## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:102 | శనివారం నవంబర్ 08 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# వందేమాతరం మూలభావం అదే: ప్రధాని మోదీ

వందేమాతరం గేయం (%ఖుఅనవ మీఘ్టుతీఘఎ%) ఒక స్వప్నం, ఒక సంకల్పం, ఒక మంత్రం అని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. అది దేశమాత ఆరాధన, సాధన అని పేర్కొన్నారు. ఈ గేయం మనందరినీ పురాణ ఇతిహాసాల్లోకి తీసుకెళ్తుందని చెప్పారు. "వందేమాతరం శబ్దం ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది. భవిష్యత్తుకు సరికొత్త భరోసా ఇస్తుంది. ఈ సామూహిక గేయాలాపన అద్భుత అనుభవం. ఒకే లయ, స్వరం, భావంతో గేయాలాపన హృదయాన్ని స్పందింపజేస్తుంది" అని అన్నారు.

వందేమాతరం 150 ఏళ్ల స్మారకోత్సవాలు నిర్వహించుకుంటున్నామని, ఇవి దేశ ప్రజలకు ప్రేరణనిస్తాయని మోదీ (%ూవీ వీశీఱ%) అన్నారు. "వందేమాతరం స్మారక స్టాంపు, నాణెం విడుదల చేశాం. ప్రతి గీతానికి ఒక మూలభావం, సందేశం ఉంటుంది. మన వందేమాతరం మూలభావం భారత్, మా భారతి" అని పేర్కొన్నారు. శుక్రవారం దిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో వందేమాతరం 150వ స్మారకోత్సవంలో పాల్గొన్న ప్రధాని మోదీ మాట్లాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన 'వందేమాతరం' గేయానికి శుక్రవారంతో 150 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ గేయాన్ని నవంబరు 7, 1875న బంకించంద్ర ఛటర్జీ రచించారు. ఈ గేయం.. తొలిసారి ఛటర్జీ రాసిన 'ఆనంద్ మఠ్' నవలలో ప్రచురితమైంది.





## డిసెంబర్ 30 నుంచి తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం: తితిదే ఈవో



తిరుమల: తిరుమల శ్రీవారి భక్తుల విజ్ఞప్తి మేరకు అంగ ప్రదక్షిణ టోకెన్ల జారీని డిప్ విధానం నుంచి మార్చినట్లు ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. ముందు వచ్చిన వారికి ముందు ప్రాతిపదికన వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి ఆన్‌లైన్ కోటా విడుదల చేయనున్నట్లు చెప్పారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్‌పై ఈసీకి కాంగ్రెస్ ఫిర్యాదు



మిగతాది 2లో

## దిల్లీ ఏటీసీలో వైఫల్యం.. సైబర్ దాడే కారణమా?

దిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం లో రెండు, మూడు రోజులుగా సాంకేతిక సమస్యతో వందలాది విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ వ్యవస్థలో సమస్యే దీనికి కారణంగా భావిస్తున్నారు. సమస్యను పరిష్కరించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నప్పటికీ.. సైబర్ దాడే దీనికి కారణమా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏటీసీ ఆటోమేషన్ వ్యవస్థలోకి మాల్‌వేర్‌ను చొరబాటు వల్లే ఈ సమస్య తలెత్తిందా?

# రాష్ట్రంలో ఏ ఒక్క రైతూ అధైర్యపడొద్దు: సీఎం చంద్రబాబు



- పంటలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందిస్తున్నారు.
- జలాశయాల్లో పుష్కలంగా నీళ్లు ఉన్నాయని తెలిపారు.
- సాగునీటి ప్రాజెక్టులకు ఎప్పటికప్పుడు మరమ్మతులు చేస్తున్నారు.
- రాయలసీమలో అన్ని రిజర్వాయర్లు పూర్తి చేశామని తెలిపారు.
- కరవును శాశ్వతంగా నివారించేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టారు.

గుంటూరు: రాష్ట్రంలో ఏ ఒక్క రైతూ అధైర్యపడొద్దు.. ఆత్మహత్యలు చేసుకోవద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఆచార్య ఎన్జీరంగా 125వ జయంతి ఉత్సవాల్లో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. " రైతును ఆదుకునేందుకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. మొన్నటి తుపానులో నష్టపోయిన రైతులను ఆదుకున్నాం. మేం వచ్చాక పంటల బీమా చెల్లించి రైతులకు అండగా నిలిచాం. పంటలకు గిట్టుబాటు ధర వచ్చేలా చర్యలు తీసుకున్నాం. పంటలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు ఇస్తున్నాం. జలాశయాల్లో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి. సాగునీటి ప్రాజెక్టులకు ఎప్పటికప్పుడు మరమ్మతులు చేస్తున్నాం. రాయలసీమలో అన్ని రిజర్వాయర్లు పూర్తి చేశాం. కరవును శాశ్వతంగా నివారించేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టాం. తరచుగా వచ్చే తుపాన్ల వల్ల కూడా రైతులు నష్టపోతున్నారు" అని సీఎం చంద్రబాబు అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు.

# అడ్డగోలుగా ఫీజులు పెంచి.. రీయింబర్స్‌మెంట్ అడుగుతున్నారు: సీఎం రేవంత్‌రెడ్డి



- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని కోరుతూ తెలంగాణలో ఉన్నత విద్యాసంస్థలు చేపట్టిన బంద్‌పై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు.
- విడతల వారీగా బకాయిలు చెల్లిస్తామన్నారు.

2లో

## బ్యాడ్ బ్రదర్స్ హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు: రేవంత్‌రెడ్డి

- కాళేశ్వరం, కమాండ్ కంట్రోల్ సెంటర్, కొత్త సచివాలయం, ప్రగతి భవన్ వంటివి పేదలకు ఉపయోగపడేవి కావు, విలాసవంతమైన భవనాలు మాత్రమే.
- కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయింది.
- కొడుకును సీఎం చేయాలనే ఉద్దేశంతో వాస్తు సరిగా లేదని పాత సచివాలయాన్ని కూలగొట్టి కొత్తది కట్టారు.
- కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రతిపక్షాలు, మీడియాపై నిఘా కోసమే పెట్టారు.

మిగతాది 2లో

## కర్నూలు ప్రమాదం.. వేమూరి ట్రావెల్స్ బస్సు యజమాని అరెస్టు



మిగతాది 2లో

## కెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌పై సీపీ సజ్జనార్ ఆగ్రహం



మిగతాది 2లో

## కాంగ్రెస్ పాలనలో నలుగురు బ్రదర్స్ మాత్రమే హ్యాపీగా ఉన్నారు: హరీశ్‌రావు

- జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలిస్తే ప్రజలు మూడేళ్లపాటు నరకయాతన అనుభవించాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.
- ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు 'వికాసానికి (అభివృద్ధికి)' మరియు 'విధ్వంసానికి' మధ్య జరుగుతున్నాయని, ప్రజలు ఏది కావాలో తేల్చుకోవాలని కోరారు.



# అడ్డగోలుగా ఫీజులు పెంచి..

# రీయింబర్స్‌మెంట్ అడుగుతున్నారు: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని కోరుతూ తెలంగాణలో ఉన్నత విద్యాసంస్థలు చేపట్టిన బంద్‌పై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. విడతల వారీగా బకాయిలు చెల్లిస్తామన్నారు. "మా హయాంలోని బకాయిలు ముందు చెల్లిస్తాం. విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడొద్దు. బకాయిలు ఇవాళ కాకపోతే రేపు వసూలవుతాయి. కాలేజీలు బంద్ పెడితే విద్యార్థులు కోల్పోయిన సమయం తిరిగి వస్తుందా? రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులకు ఇబ్బంది లేదు. అన్ని వర్గాలను సమన్వయం చేసుకుంటూ వెళ్లాలి. రాష్ట్రానికి నెలకు రూ.18వేల కోట్ల ఆదాయం వస్తోంది. జీతాలు, వడ్డీలు, ఇతర ఖర్చులు పోనూ మిగిలేది రూ.5వేల కోట్లే. ఈ ఆదాయంతో రాష్ట్రాన్ని ఎలా నడపాలో చెప్పండి. ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేస్తున్నారా? కాలేజీలను బంద్ చేయించినవారితో చర్చించేదేముంది? ఏ కాలేజీ ఎంత డొనేషన్ వసూలు చేస్తుందో నాకు తెలుసు. కాలేజీలో నిబంధనలు పాటించకపోతే ఎలా? ఇష్టానుసారం ఫీజులు పెంచుకుంటూ పోతే ఎలా? విద్య వ్యాపారం కాదు.. విద్యను సేవగా భావించాలి. రాజకీయ నేతలు అండగా ఉన్నారని విద్యార్థులతో ఆడుకోవద్దు. అడ్డగోలుగా ఫీజులు పెంచుకుని వచ్చి రీయింబర్స్‌మెంట్ అడుగుతున్నారు. కాలేజీలకు అనుమతుల విషయంలో ఎన్నో అక్రమాలు ఉన్నాయి. కాలేజీల యజమానులు ప్రభుత్వాన్నే బ్లాక్ మెయిల్ చేస్తారా? బీసీ నేత ఆర్.కృష్ణయ్య కూడా ఆలోచించాలి వాళ్ల ఉచ్చులో పడ్డారు. ఆర్.కృష్ణయ్య, మందకృష్ణ ముందుకొస్తే వాళ్ల చేతికే చిట్టా ఇస్తా. నాలుగు నెలలు ప్రభుత్వాన్ని మీరే నడపండి" అని సీఎం అన్నారు.

## మోకు దెబ్బ కురవి మండల అధ్యక్షులు గా ఎన్నికైన తండా నాగేందర్ గౌడ్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 7 మహబూబాబాద్ జిల్లా**

కురవి మండలం లోని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ కురవి మండల సమావేశం జరిగింది, ఈ సమావేశం లో ముఖ్య అతిధులుగా మహబూబాబాద్ జిల్లా మోకు దెబ్బ అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్ పాల్గొన్నారు,గౌడ సమస్య లపైన చర్చిచరు, ఈ రోజు కురవి మండల అధ్యక్షులు ను ప్రకటించడం జరిగిందిమోకు దెబ్బ కురవి మండల అధ్యక్షులు అధ్యక్షులు గా నేరడా రాయినిపట్నం గ్రామానికి చెందిన. తండా నాగేందర్ గౌడ్ గారిని,నియమించడం జరిగింది,

కురవి మండల మోకు దెబ్బ నూతన అధ్యక్షులుతండా నాగేందర్ గౌడ్ మాట్లాడుతూ నాకు ఈ బాధ్యత ఇచ్చినందుకు జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్ కి, ప్రధాన కార్యదర్శి బూడిగే భద్రసేన గౌడ్ కి హృదయ పూర్వక దన్యవాదములు తెలియచేస్తూ మండలం లోని గౌడ్ ల ఐక్యత చాటుతూ, వారి సమస్యల పైన నిరంతరం కొట్లాడుతూ వారి వెంట ఉంటానని, గీత కార్మికుల కు ఐడి కార్డు లేనివారికి అందరికి ఇచ్చేవిధం చూస్తానని, మండల కమిటీ ని పూర్తి చేస్తానని తెలియ చేస్తున్నాను,ఈ కార్యమంలో గౌడ సోదరులు మండల లానికి,రాయినిప్టణం కు చెందిన, చిత్తనూరి కాషాయ్యా, మాదగని ఉపేందర్, తండా. వీరభద్రం, రసమళ్ళ సూరయ్యా, తండా విజయ్ కుమార్, కోలా మల్లేష్, మాదగని పరమేష్, కోలా బిక్సమ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...

## జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ జోరుగా ఉప ఎన్నికల ప్రచారం

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి నవంబర్ 8**



జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో" భాగంగా యూసుఫ్ గూడా డివిజన్లో లక్ష్మీనర్సింహ నగర్ లోని 259–265 గల ప్రతి బూత్ కు సంబంధించిన కాలనీ లో ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో మహబూబ్ నగర్ ముడా చైర్మన్ %d% పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ నాయకత్వంలో ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్ మరియు జగిత్యాల మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ తో కలిసి పాదయాత్రగా ప్రతిఒక్క బూత్ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలతో ప్రచారం చేయటం జరిగింది.

ఈ ప్రచారంలో డివిజన్ లోని ప్రతి గల్లీలో, ఇంటింటా తిరిగి సామాన్య ప్రజలను కలిసి వారితో మాట్లాడి, 11-11-2025 తేదీన జరగబోయే ఉప ఎన్నికల సందర్భంగా ఈవీఎం డమ్మీ బ్యాలెట్ ప్రజలకు చూపిస్తు, జరగబోయే ఎలక్షన్స్ మీద వారికి అవగాహనా కలిపిస్తూ సీరియల్ నం:2 చేతి గుర్తుకు ఓటు వేసి మన అభ్యర్థి నవీన్ యాదవ్ ని అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

ఈ ప్రచారం లో సంజయ్ గౌడ్ ,బూత్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువ నాయకులు, డివిజన్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, యువకులు మరియు టీం పట్వారీ తదితరులు భారీ ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు

**యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.07)**



జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పరిధిలోని గూడూరు గ్రామ మాజీ సర్పంచ్ గూడూరు రేణుక - నరోత్తం రెడ్డి దంపతుల కుమారుడు భరత్ సింహారెడ్డి - సాయి ప్రీతి రెడ్డి ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మాజీ ఎంపీపీ,మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు.

## అమరవీరుల ఆశయ సాధనకై పోరాడుదాం : ఆర్. మధుసూదన్ రెడ్డి.

**మణుగూరు, నవంబర్ 7,జన సముద్రం న్యూస్,**



అమరవీరుల ఆశయ సాధనకై పోరాడుదాం అని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్ మధుసూదన్ రెడ్డి అన్నారు. నవంబర్ 1 నుండి 9 వరకు జరుగుతున్న అమరవీరుల సంస్మరణ సభల వారోత్సవాల్లో భాగంగా మణుగూరు లోని స్థానిక పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేసి, వెంకటేశ్వర్లు అధ్యక్షతన అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ దేశంలో దోపిడీ, పీడనలు లేని సమ సమాజం కావాలని, ధనిక, పేద భేదం లేకుండా ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కలలు కని అందుకోసం తమ జీవితాలను త్యాగం చేసి ఎంతోమంది అమరవీరులయ్యారని అన్నారు. అమరుల ఆశయ సాధన కోసం మనమంతా పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కాంపాటి పృథ్వీ, నాయకులు సంజీవరెడ్డి, జానయ్య, మిట్టపల్లి రాజేందర్ మల్లెల. రామయ్య జే. యాకయ్య, సతీష్, నరసింహారావు, రాజు, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో నలుగురు బ్రదర్స్ మాత్రమే హ్యాపీగా ఉన్నారు: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలిస్తే మూడేళ్లపాటు నరకయాతన అనుభవించాల్సి ఉంటుందని మాజీమంత్రి హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. వికాసానికి.. విధ్వంసానికి మధ్య జరుగుతున్న ఎన్నికల్లో ఏది కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో ఏ ఒక్క వర్గం కూడా సంతృప్తిగా లేదన్నారు. కాంగ్రెస్ పాలనలో నాలుగు కోట్ల ప్రజలు కాదు.. నలుగురు బ్రదర్స్ మాత్రమే హ్యాపీగా ఉన్నారని ఎద్దేవా చేశారు. హామీ ఇచ్చిన గ్యారంటీలు ఎగ్గొట్టిన ప్రభుత్వం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అని హరీశ్‌రావు మండిపడ్డారు. సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో జరిగిన మీట్ ది ప్రెస్‌లో ఆయన మాట్లాడారు.

బ్లాక్ మెయిల్ చేసి జూబ్లీహిల్స్‌లో ఓట్లు వేయించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి చూస్తున్నారన్నారని హరీశ్ రావు ఆరోపించారు. కాంగ్రెస్‌కు ఓటు వేయకుంటే.. రేషన్ కార్డులు ఆగిపోతాయి అని అంటున్నారని మండిపడ్డారు. కంటోన్మెంట్‌లో 6 వేల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఎక్కడని ప్రశ్నించారు. ప్రజలను మభ్యపెట్టి కంటోన్మెంట్‌లో కాంగ్రెస్ గెలిచిందన్నారు. రెండేళ్లుగా అజహరుద్దీన్‌కు మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. సినీ హీరోలను జైల్లో పెట్టిన రేవంత్ రెడ్డి.. సినీ కార్మికులకు ఒంగి ఒంగి దండాలు పెడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. పీజేఆర్‌పై ప్రేమ ఉంటే.. 2023లో పీజేఆర్ కుమారుడికి ఎందుకు టికెట్ ఇవ్వలేదని ప్రశ్నించారు.

## క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌పై సీపీ సజ్జనార్ ఆగ్రహం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్‌ధావన్‌పై హైదరాబాద్ పోలీసు కమిషనర్ సజ్జనార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అభిమానాన్ని సొమ్ము చేసుకునే వీళ్లు ఆదర్శ ఆటగాళ్లు ఎలా అవుతారని ప్రశ్నించారు. "బెట్టింగ్ మహమ్మారికి ఎందరో యువకులు బలవుతున్నారు. వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. వేల మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. సమాజాన్ని ఛిద్రం చేస్తోన్న బెట్టింగ్ భూతాన్ని ప్రచారం చేసిన వీరు వీటన్నింటికీ బాధ్యులు కారా..? సమాజ మేలు కోసం, యువత ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి నాలుగు మంచి మాటలు చెప్పండి. అంతే కానీ మిమ్మల్ని అభిమానించే వాళ్లను తప్పుదోవ పట్టించి.. వారి ప్రాణాలను తీయకండి" అని ఎక్స్‌లో సజ్జనార్ పోస్టు పెట్టారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్‌పై ఈసీకి కాంగ్రెస్ ఫిర్యాదు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: కేంద్రమంత్రి బండి సంజయ్‌పై ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ ఫిర్యాదు చేసింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసినందుకుగానూ ఆయనపై చర్యలు తీసుకోవాలని పీసీసీ ఎన్నికల కో ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో సీఈవోకు ఫిర్యాదు చేసింది. గురువారం బోరబండలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో అనుచిత వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదులో పేర్కొంది. "తులం బంగారం ఇస్తుదు కాదు.. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలిస్తే ఉన్న బంగారం గుంజుకెళ్తారు. సీఎం రేవంత్‌రెడ్డి.. ఒక్క కేసులో కూడా కేసీఆర్ కుటుంబాన్ని జైల్లో పెట్టలేదు. అధికార, ప్రతిపక్ష పార్టీలు కలిసి దోచుకున్న రాష్ట్రం ఏదైనా ఉందంటే అది తెలంగాణ" అని సంజయ్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

## మహిళ అదృశ్యం పై కేసు నమోదు.

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి:7 నవంబర్**



తేదీ: 7 - 11 - 2025 రోజున ఫిర్యాది అంబాల పోచయ్య తండ్రి: రాయమల్లు గ్రామం: మడిపల్లి అను అతడు జమ్మికుంట పోలీస్ స్టేషన్ కి వచ్చి తన కూతురు అయిన అంబాల నిర్మల భర్త: రాజు వయసు 32 సంవత్సరాలు అను ఆమెకి ఆరు సంవత్సరాల క్రితం వివాహం కాగా ఒక పాప పుట్టిన తర్వాత తన ఆరోగ్యం బాగా లేకపోవడంతో అప్పటినుండి తన తల్లిగారిల్లు ఆయన మడిపల్లిలో ఉంటూ మానసికంగా కృంగిపోయిందని తేదీ: 5 - 11- 2025 రోజున సాయంత్రం ఐదు గంటలకి ఇంట్లో నుండి ఎవరికి ఏం చెప్పకుండా వెళ్ళిపోయిందని అప్పటినుండి ఊరిలో మరియు తమ బంధుమిత్రుల వద్ద తన కూతురు ఆచూకీ కోసం విచారించగా ఎక్కడ దొరకలేదని తెలుపగా కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట (టౌన్) సి.ఐ. ఒక ప్రకటనలో తెలిపారు.

## బ్యాడ్ బ్రదర్స్ హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు: రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: 2004–2014 మధ్య కాలంలోనే రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే హైదరాబాద్ ఎక్కువగా అభివృద్ధి చెందిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓఆర్ఆర్, శంషాబాద్ విమానాశ్రయం, మెట్రో రైలు.. ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకువచ్చిందన్నారు."2014 నుంచి కేంద్రంలోని భాజపా, రాష్ట్రంలోని భారత రాష్ట్ర సమితి.. రాష్ట్రానికి చేసింది శూన్యం. హైదరాబాద్‌లో ఎలాంటి అభివృద్ధి జరగలేదు. 2014లో రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. 2023లో కేసీఆర్ తెలంగాణను రూ.8లక్షల కోట్ల అప్పుల్లో పెట్టి మళ్లీ కాంగ్రెస్‌కు అప్పగించారు. హైదరాబాద్‌కు యూపీఏ ప్రభుత్వం ఇచ్చిన ఐటీఐఆర్‌ను రద్దు చేసింది ఎవరు? ఐటీఐఆర్ కూడా మంజూరు చేసి ఉంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెంది ఉండేది. వరదలు వచ్చి హైదరాబాద్ మునిగిపోతే కేంద్రం చిల్లిగవ్వ కూడా ఇవ్వలేదు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కేంద్రం నుంచి వరద సాయంగా రూపాయి కూడా తేలేదు.

భారత రాష్ట్ర సమితి హయాంలో కాళేశ్వరం, కమాండ్ కంట్రోల్ సెంటర్, సచివాలయం, ప్రగతి భవన్ నిర్మించారు. కుమారుడిని ముఖ్యమంత్రిని చేయాలని, వాస్తు సరిగా లేదని బాగున్న సచివాలయాన్ని కూలగొట్టి.. కొత్తది నిర్మించారు. పేద ప్రజలకు ఆ సచివాలయం వల్ల ఏమైనా ఉపయోగం ఉందా? కొత్త ఉద్యోగాలు ఏమైనా వచ్చాయా? ప్రతిపక్షాలు, మీడియా ప్రతినిధులపై నిఘా పెట్టేందుకు కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఎవరికీ అనుమతి లేని విలాసవంతమైన భవనాలు మాత్రమే నిర్మించారు. రైతు కోసమని కట్టిన కాళేశ్వరం మాత్రం మూడేళ్లకే కూలింది. పదేళ్లలో మెట్రో రైలును కొత్తగా కిలోమీటరు కూడా పొడిగించలేదు. మంజూరైన పాతబస్తీ మెట్రోను కూడా పక్కకు పెట్టారు. మెట్రో నిర్మించిన ఎల్ అండ్‌టీ నష్టాలకు కూడా భారత రాష్ట్ర సమితే కారణం.

**వారిద్దరినీ బ్యాడ్ బ్రదర్స్ అంటున్నారు..**

2047 నాటికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు కావస్తోంది. భవిష్యత్ ప్రణాళికలు ఎలా ఉండాలో విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నాం. మెట్రో విస్తరణకు రూ.43వేల కోట్లతో ప్రణాళికలు కేంద్రానికి ఇచ్చాం. ఆనాడు హైదరాబాద్ అభివృద్ధి కోసం కొట్లాడిన శశిధర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డిని హైదరాబాద్ బ్రదర్స్ అనే వాళ్లు. నేడు హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్న కిషన్‌రెడ్డి, కేటీఆర్‌ను బ్యాడ్ బ్రదర్స్ అంటున్నారు. వీరిద్దరూ కలిసి మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన, రీజినల్ రింగ్ రోడ్డు, ఫ్యూచర్‌సిటీని అడ్డుకుంటున్నారు. గోదావరి జలాలు 20 టీఎంసీలు హైదరాబాద్ నగరానికి తేవాలని ప్రయత్నిస్తుంటే అడ్డుకుంటున్నారు. హైదరాబాద్‌లో నిర్మించాలనుకున్న ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్లకు అడ్డంకులు సృష్టిస్తున్నారు. 30 ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న కంటోన్మెంట్ నుంచి శామీర్‌పేట, మేడ్చల్‌కు ఎలివేటెడ్ కారిడార్లకు అప్రూవల్ తెచ్చి రూ.5వేల కోట్లతో పనులు ప్రారంభించాం. ఉత్తర తెలంగాణ మొత్తం ఈ రెండు ఎలివేటెడ్ కారిడార్లపైనే ఆధారపడి ఉంది. పదేళ్లు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి.. వాటి అనుమతులకు ప్రయత్నం చేయలేదు. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణానికి అనుమతులు తీసుకొచ్చాం. అదనంగా కొత్తగూడెం, రామగుండం ఎయిర్‌పోర్టులకు ప్రయత్నాలు చేస్తున్నాం" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

**మీ ఓటు ద్వారా హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకుందాం..**

" కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి 6 నెలలు పార్లమెంట్ ఎన్నికలతో గడిచిపోయాయి. ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో పనిచేసింది ఏడాదిన్నర మాత్రమే. ఏడాదిన్నరలోనే రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చాం. రూ.లక్ష కోట్ల ఆదాయం వచ్చే ఓఆర్ఆర్‌ను కేవలం రూ.7వేల కోట్లకు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అమ్ముకుంది. దీపావళి రోజు కూడా ఇళ్లలో డ్రగ్స్‌తో పట్టుబడిన వారిని ఏమనాలి? హైదరాబాద్‌లో 44 చెరువులను భారత రాష్ట్ర సమితి నేతలు కబ్జా చేశారు. అంబర్‌పేటలో బతుకమ్మకుంటను ఆ పార్టీ అంబర్‌పేట ఇన్‌ఛార్జ్ ఎడ్ల సుధాకర్‌రెడ్డి ఆక్రమించారు. చెరువుల్లోని కబ్జాలను తొలగించి పునరుద్ధరిస్తే.. దానిపై రాజకీయం చేస్తున్నారు. అహ్మదాబాద్‌లో సబర్మతి ప్రక్షాళన చేసుకున్నారు.. యూపీలో నది ప్రక్షాళన చేశారు. అహ్మదాబాద్‌లో కొత్త నగరం కట్టుకున్నారు.. తెలంగాణలో అడ్డుకుంటున్నారు. గతంలో కాంగ్రెస్ వల్లే నగరం అభివృద్ధి చెందింది. ఇప్పుడూ కాంగ్రెస్‌ను గెలిపిస్తే అభివృద్ధి పనులు జరుగుతాయి. అభివృద్ధి పనుల వల్ల పేదలకు నష్టం జరిగితే ఆదుకుంటాం. ఇళ్లు కోల్పోయిన పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తాం. ప్రజలను ఓటు అడుగుతున్నా.. మీ ఓటు ద్వారా హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకుందాం" అని సీఎం విజ్ఞప్తి చేశారు.

## కర్నూలు ప్రమాదం.. వేమూరి ట్రావెల్స్ బస్సు యజమాని అరెస్టు

మొదటి పేజీ తరువాయి

కర్నూలు: వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు యజమాని వేమూరి వినోద్‌ను కర్నూలు పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం ఆయన్ను కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించారు. కర్నూలు జిల్లాలో ఇటీవల జరిగిన బస్సు ప్రమాదంలో 19 మంది మృతి చెందారు. వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు.. రోడ్డుపై పడి ఉన్న బైకును ఢీకొట్టడంతో మంటలు చెలరేగి వీరంతా సజీవ దహనమయ్యారు. ఈ బస్సు రిజిస్ట్రేషన్ విషయంలోనూ లొసుగులున్నట్లు.. సీటర్ వాహనాన్ని స్లీపర్‌గా మార్పినట్లు ఆరోపణలున్నాయి. ప్రమాద ఘటనకు సంబంధించి బస్సు డ్రైవర్, యజమానిపై కేసు నమోదైంది. ఇప్పటికే ఏ-1 అయిన డ్రైవర్ లక్ష్మయ్యను పోలీసులు అరెస్టు చేశారు.

**రూ.10వేల పూచీకత్తుపై విడుదల**

వి. కావేరి ట్రావెల్స్ బస్సు యజమాని వేమూరి వినోద్‌కుమార్ విడుదలయ్యారు. కర్నూలు బస్సు ప్రమాదఘటనలో ఏ2గా ఉన్న ఆయన్ని అరెస్టు చేసిన పోలీసులు.. కర్నూలు స్పెషల్ మొబైల్ కోర్టులో హాజరుపరిచారు.

## వందేమాతరం గీతం దేశభక్తికి ప్రతీక.

### మానవహారంలో వందేమాతర గీతం ఎస్సై ఏ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆలపించారు

### మన స్వాతంత్ర్య సమరయోధులలో ఆత్మవిశ్వాసాన్ని రగిలించిన గీతం

**జన సముద్రం న్యూస్ 07 ఎల్లంతుర్తి మండలం**

హనుమకొండ జిల్లా ఎల్లంతుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద వందేమాతరం గీతం మానవహారంలో ఏర్పడి ఆలపించారు ఈ కార్యక్రమంలో ఎస్సై ఏ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. మన స్వాతంత్ర్య సమర యోధులలో ఆత్మ విశ్వాసాన్ని, త్యాగస్ఫూర్తిని రగిలించిన ఈ గీతం ప్రతి భారతీయుడికి గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చేతిలో త్రివర్ణ పతాకాలు పట్టుకొని మానవ హారంలా నిలబడి వందేమాతరం గీతాన్ని ఉత్సాహంగా ఆలపించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కూడలిమొత్తం



దేశభక్తి నినాదాలతోమార్మోగింది.కార్యక్రమాన్ని స్థానిక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎల్లంతుర్తి గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొని దేశమాతకు వందనం చేశారు.వందేమాతరం గీతం150 సంవత్సరాల వేడుకలను పురస్కరించుకొని ఇలాంటి కార్యక్రమాలు దేశవ్యాప్తంగా నిర్వహించడం పట్ల పాల్గొన్నవారు ఆనందం వ్యక్తం చేశారు.

# జిల్లా కలెక్టరేట్ లో సామూహిక వందేమాతరం గీతాలాపన

## పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత అదనపు కలెక్టర్, స్థానిక సంస్థలు బి రాజ గౌడ్

జగిత్యాల నవంబర్ 07 జన సముద్రం జిల్లా ప్రతినిధి




సామూహిక వందేమాతర గీతాలపన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత తెలిపారు.శుక్రవారం వందేమాతరం గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత,అదనపు కలెక్టర్,స్థానిక సంస్థల బి రాజ గౌడ్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మాట్లాడుతూ,లి స్వాతంత్ర ఉద్యమంలో కోట్ల మంది భారతీయులకు స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి నేటితో 150 ఏళ్లు పూర్తయ్యాయని అదనపు కలెక్టర్ తెలిపారు. వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు నిండిన నేపథ్యంలో భారత ప్రభుత్వం వందేమాతరం స్మారక నాణేన్ని విడుదల చేస్తుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలో సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపిస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పాలనాధికారి హకీమ్ జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సామూహిక వందేమాతర గీతం వార్షికోత్సవ వేడుక నిర్వహించుకున్నారు

జనసముద్రం న్యూస్ నవంబర్:07



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వార్షికోత్సవ ప్రారంభ వేడుక నిర్వహించుకున్నారు పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కె పూర్ణమ్మ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు స్కూల్ సిబ్బంది శుక్రవారం ఉదయం 10 గంటలకు సామూహికంగా వందేమాతర గీతాలాపన చేయడం జరిగింది తదుపరి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే పూర్ణిమ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఎల్ శ్రీనివాసరావు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయిని ధరణి అదేవిధంగా సీనియర్ ఉపాధ్యాయులు శివరామకృష్ణ వందేమాతర విశిష్టతను మహనీయుల త్యాగాలు స్వతంత్ర ఉద్యమ స్ఫూర్తి పిల్లలకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు జ్యోతి నాగలక్ష్మి డి నరసింహారావు హసన్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి వెంకటరమణ హరి ప్రసాద్ ప్రేమ కుమార్ సుధీర్ శోభన్ సునీత ఆయేషా ఉషా కిరణ్మయి సరోజినీ ఎస్తారు రాణి యశోద పాఠశాల సిబ్బంది ఉబ్బనపల్లి కృష్ణవేణి నరసమ్మ తదితరులు పాల్గొన్నారు

# ర్యాగింగ్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్

## యువతే దేశ భవిష్యత్తు - చట్టాన్ని గౌరవించే పౌరులుగా ఎదగాలి

జగిత్యాల నవంబర్ 07 జన సముద్రం జిల్లా ప్రతినిధి



జగిత్యాల జిల్లా మల్యాల మండలం లోని కొండగట్టు జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా ఎస్పీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ .. "విద్య అనేది కేవలం ఉద్యోగం పొందడానికి మాత్రమే కాదు, మంచి వ్యక్తిత్వాన్ని నిర్మించడానికి ఉపయోగపడే ఆధ్యాత్మిక శక్తి అని ప్రతి విద్యార్థి జీవితంలో క్రమశిక్షణ, కష్టపడి చదువుకోవడం, ముఖ్యమని" అన్నారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు మానవీయ విలువలను అలవరచుకోవాలి," అని అన్నారు. యువతే దేశ భవిష్యత్తు కాబట్టి, వారు చట్టాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు.
సోషల్ మీడియాలో సమయాన్ని వృథా చేయకుండా, దానిని నేర్చుకోవడానికీ, కొత్త ఆలోచనలను అభివృద్ధి చేసుకోవడానికీ వినియోగించుకోవాలని
సూచించారు.సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, తెలియని లింకులు, ఫేక్ ఐడీలకు స్పందించకూడదని సూచించారు.
కళాశాల యాజమాన్యం ఎప్పటికప్పుడు విద్యార్థుల నడవడిక, ప్రవర్తన పట్ల శ్రద్ధ వహించాలని ఎస్పీ సూచించారు. సీనియర్లు%-%జూనియర్లు అనే తేడా లేకుండా స్నేహపూర్వక వాతావరణంలో విద్యాభ్యాసం కొనసాగించాలని,ర్యాగింగ్ వంటి చర్యలకు దూరంగా ఉండాలని, సమాజంలో ఆదర్శవంతులుగా నిలవాలని అన్నారు.
అలాగే గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వాడకం భవిష్యత్తును నాశనం చేస్తుందని ఈలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి లాంటి మత్తుపదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీస్ వారికి అందివ్వాలని తెలిపారు. విద్యార్థులు చేడు వ్యసనాలకు దూరంగా ఉంటూ తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకుని,కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు.

# ఆర్టీసీ బస్సుకు తప్పిన పెను ప్రమాదం

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.07)



జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధి అవుషాపూర్ దగ్గర ఆర్టీసీ బస్సుకు తప్పిన పెను ప్రమాదం.జనగామ డిపో కు చెందిన ఎక్స్‌ప్రెస్ బస్సు 28 మంది ప్రయాణికులతో జనగామ నుండి ఉప్పల్ కు వస్తుంది.ఘట్కేసర్ అవుషాపూర్ దగ్గరకు రాగానే రెండు కార్ లు కార్ రేస్ లు పెట్టుకొని రాష్ డ్రైవింగ్ తో రావడంతో ట్రాఫిక్ ఎక్కువ ఉండడం తో రైట్ సైడ్ బస్సు ను తిప్పడంతో డివైడర్ ఎక్కడం జరిగింది.కాని బస్సు డివైడర్ ఎక్కిన డ్రైవర్ చాకచక్యం తో అలాగే ఆగిపోవడంతో ఎవరికీ ఏమి జరగలేదు.అందరూ ఊపిరి పీల్చుకున్నారు.బస్సులో చిన్న పిల్లలు,మహిళలు కుడా వున్నారు.బస్సు ముందు భాగం చిన్న డామేజ్ అయింది.వరంగల్ జాతీయ రహదారి పైన మొదటి సారి కార్ రెసింగ్ లు జరగడంతో అందరు భయ బ్రాంతులకు గురువాతున్నారు.ట్రాఫిక్ పోలీస్ ఇలాంటి రేస్ ల మీద కఠినంగా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ డ్రైవర్స్,ప్రజలు కోరుతున్నారు.

# దొంగతనం చేయడానికి ప్రయత్నించిన గ్యాంగును అరెస్టు చేసిన పాల్వంచ పోలీసులను

## అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

జనసముద్రం న్యూస్ నవంబర్ 07 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



గురువారం నాడు అర్ధరాత్రి 2గంటల సమయంలో పాల్వంచ పట్టణంలోని దమ్మపేట సెంటర్ నందు పాల్వంచ సీఐ సతీష్ తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా అదే ప్రాంతంలో ఒక ఇంట్లో దొంగతనం చేయడానికి వచ్చిన 09 మంది దుండగులను పట్టుకోవడం జరిగింది కత్తులు మాస్కులు ఇనుప రాడ్లతో రెండు కార్లతో తిరుగుతూ పట్టుబడిన 09 మంది పై కేసు నమోదు చేసి జైలుకు పంపిన పాల్వంచ పోలీస్ అధికారులు వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందిచడం జరిగింది ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో భాద్యతగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు సేవ చేస్తూ వారి రక్షణ కొరకు పాటుపడే అధికారులు సిబ్బందికి ఎప్పటికైనా మంచి పేరు లభిస్తుందని అన్నారు
ఈ కార్యక్రమంలో పాల్వంచ డివిజన్ సతీష్ కుమార్ సీఐ సతీష్ ఎస్సై సుమన్ కానిస్టేబుళ్ళు హుస్సేన్ అబ్బురాములు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బొక్క జైపాల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.07)జనసముద్రం న్యూస్



బీబీనగర్ మండల పరిధిలోని మక్త అనంతరం గ్రామంలో భవాని ఫంక్షన్ హాల్ లో రాఘవపురం గ్రామానికి చెందిన తేల్చూరి కుమార్ యాదవ్ – భువనేశ్వరి ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి.ఈ వివాహ వేడుకల్లో నాయకులు కొలను దేవేందర్ రెడ్డి,చింతల సుదర్శన్ రెడ్డి,జక్కినగేష్,దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,జక్కి నరసింహ,తెల్జూరి ఆంజనేయులు,తేల్చూరి సురేష్,గోల్కొండ రాజు,రాపర్తి రాజు,తెల్చూరు కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి కి గాయాలు

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్...



మధిర రెడ్డి గార్డెన్ సమీపంలో ఆటో టీవీఎస్ ఎక్సెల్ ను ఢీకొనబోయే సమయంలో టీవీఎస్ ఎక్సెల్ వాహనదారుడు డివైడర్ ను ఢీకొట్టడంతో ప్రమాదం. వాహనదారుడి తలపై గాయమైనట్లు సమాచారం.
ఇప్పటికే మధిర కేంద్రంలో వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి.
మధిర వైరా ప్రధాన రహదారిపై ఎక్కడ చూసిన రోడ్లన్నీ గుంటలు మయంగా ఉండటంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నట్లు వాహనదారులు వాపోతున్నారు.ఎన్ని ప్రమాదాలు జరిగిన ఆర్ అండ్ బి అధికారులు మాత్రం నిర్లక్ష్యం విడటం లేదని ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు.

# సుజాతనగర్ తాసిల్దార్ కార్యాలయంలో సామూహికంగా వందేమాతరం ఆలపించారు

## తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల ను అనుసరించి వందేమాతరం గీతం పాడుకోవడం జాతీయతను గుర్తు చేసుకోవడం అన్నారు తాసిల్దార్ కృష్ణ ప్రసాద్

జనసముద్రం న్యూస్ నవంబర్:07 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శుక్రవారం సుజాతనగర్ తాసిల్దార్ కార్యాలయం నందు



ఉదయం 10 గంటలకు వందేమాతరం గీతం ఆలపించారు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు అనుసరించి కార్యాలయం లో ఉన్న సిబ్బంది ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు వందేమాతరం రచించి 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ నేపథ్యంలో సర్కార్ తాజాగా ఉత్తర్వులిచ్చింది అని ఇక దేశ ప్రజలంతా ఇందులో పాల్గొనాలని కేంద్రం కోరింది అన్నారు నవంబర్ 7, 2025 న వందేమాతరం గీతం 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సామూహిక గీతాలాపనకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది అన్నారు అందులో భాగంగానే ఈరోజు సుజాతనగర్ తాసిల్దార్ కార్యాలయంలో వందేమాతరం గీతాన్ని ఆలపించటం జరిగిందని మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ మన జాతీయ గీతం వందేమాతరంబంకించంద్ర ఛటర్జీ చే 1875 నవంబర్ 7న అక్షయ నవమి శుభ సందర్భంగా వ్రాయబడింది అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కృష్ణ ప్రసాద్ బి భారతి ఎంపీడీవో బి శ్రీనివాస్ ఎం పి ఓ హరినాథ్ ఈ సి ముస్తఫా ఓ ఎస్ కాంతారావు ఆర్ఐ అక్బర్ బాబు యూ డి సి వీరభద్రం ఆర్ ఐ శ్రావణ్ కుమార్ జూనియర్ అసిస్టెంట్ వినోద్ కుమార్ పూర్ణిమ శాలిని కే శ్రీవాణి రవి తదితరులు పాల్గొన్నారు

# మధిర తాసిల్దార్ కార్యాలయంలో - 'వందే మాతరం గేయం ఆలాపన

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్..



తెలంగాణ ప్రభుత్వ ఆదేశాలమేరకు భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపిరిగా మారిన వందేమాతర గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భముగా ఈ రోజు ఉదయం 10 గంటలకు తాసిల్దార్ రాళ్ళబండి రాంబాబు అధ్యక్షతన సామూహిక వందేమాతరం గీతాలాపన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంద్ది పాల్గొన్నారు.

# నవంబర్ 17 ఛలో డిల్లీ, దళిత ఉద్యమం

**సుప్రీం కోర్టు చీఫ్ జస్టీస్ బి ఆర్ గవాయిపై జరిగిన దాడికి నిరసనగా దళిత ఆత్మగౌరవ ఉద్యమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలి. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ.**

**జన్నారం మండలం ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షుడు కొండుకూరు ప్రభుదాస్**

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 07

దేశ రాజధానిలో అత్యున్నత న్యాయవ్యవస్థగా ఉన్న సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడి జరిగి నెల రోజులు కావస్తున్న ఇప్పటికీ కేసులు నమోదు చేయకపోవడాన్ని నిరసిస్తూ నవంబర్ 17 న ఛలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ,డిల్లీలో పెద్ద ఎత్తున దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తున్నామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ , ఎం ఎం ఎస్ పి రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాదిగలు అన్నారు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎం ఆర్ పి ఎస్ మరియు అనుబంధ సంఘాల కార్యవర్గ సమావేశం పి ఆర్ టి యు భవన్ లో జిల్లా ఇంచార్జి లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ



అధ్యక్షతన జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వారు మాట్లాడుతూ " సుప్రీం కోర్టు చీఫ్ జస్టీస్ స్థానంలో ఉన్న దళితుడికే రక్షణ లేకపోతే దేశంలో సామాన్య దళితులకు రక్షణ ఎలా ఉంటుందని అన్నారు. ఈ దాడి జరిగి నెల రోజుల కావస్తున్నా ఇప్పటికీ కేసు నమోదు చేయకపోవడం దారుణమని అన్నారు. జస్టిస్ గవాయ్ గారి స్థానంలో ఉన్నత కులాలకు చెందిన జడ్జీ ఉంటే కేసు నమోదు చేయడంలో ఇలా నిర్లక్ష్యం చేసి ఉండే వారా? అని ప్రశ్నించారు.అందుకే జస్టిస్ బిఆర్ గవాయ్ మీద జరిగిన దాడి దళితులపైన జరిగిన దాడిగా చూస్తున్నామని అన్నారు.దళితులు ఎంత ఉన్నత స్థానానికి కష్టపడి ఎదిగినా కుల రక్కసి వెంటాడుతుందని అన్నారు.అందుకే డిల్లీ పోలీసులు కేసు నమోదు చేయడంలో నిర్లక్ష్యం వహించారు. న్యాయవ్యవస్థ ,జాతీయ మానవ హక్కుల కమిషన్ సుమోటోగా కేసు స్వీకరించుకుండా కుల వివక్షతను పక్షపాతాన్ని చూపాయని అన్నారు.అందుకే గవాయి పై దాడి ఘటనను నిరసిస్తూ జాతీయ స్థాయిలో దళితుల ఆత్మగౌరవ పోరాటం చేపడుతున్నామని అన్నారు.కానీ 12 రోజులుగా ఎదురు చూస్తున్నా నేటికీ న్యాయం జరగలేదని అన్నారు. కనుకనే ఉద్యమానికి పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. తక్షణమే దాడి ఘటన మీద కేసు నమోదు చేయాలి.నిందితుడిని అరెస్టు చేసి జైలులో పెట్టాలి.అలాగే ఈ ఘటన మీద సుప్రీం కోర్టు రిటైర్డు జడ్జీ చేత విచారణ జరిపించి దీని వెనుక ఉన్న శక్తులను గుర్తించాలి.ఇలాంటి ఘటనలు మళ్ళీ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా సహించేది లేదని అన్నారు.చీఫ్ జస్టిస్ గారిపై దాడి విషయంలో న్యాయాన్ని కోరుతూ నవంబర్ 17 న ఛలో డిల్లి , దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తామని , ఈ ర్యాలీలో ఆత్మగౌరవంతో జీవించాలని కోరుకునే దళిత ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో... ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జిల్లా గోవింద్ నరేష్ మాదిగ, ఎంఎస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల మంచిర్యాల జిల్లా ఇంచార్జిలు లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు మంతెన శ్యాముల్ మాదిగ, ఎంఆర్పీయస్ అనుబంధ సంఘాల జిల్లా ఇంచార్జి గుండా థామస్ మాదిగ, కో ఇంచార్జి మంత్రి మల్లేష్ మాదిగ, ఎంఆర్పీయస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చెన్నూరి సమ్మయ్య మాదిగ, ఎంఆర్పీయస్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు ఆరేళ్ళి మల్లేష్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిల్ల మల్లేష్ మాదిగ, జిల్లా ఉప అధ్యక్షులు జలంపల్లి శ్రీనివాస్ మాదిగ, జన్నారం మండల అధ్యక్షులు కొండుకూరి ప్రబుదాస్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా కో ఇంచార్జి జిల్లపల్లి సుగుణాకర్ మాదిగ, ఎంఆర్పీయస్, ఎంఎస్పీ, ఎంఎస్ఎఫ్ నాయకులు మల్లరాపు శనిగారపు మురళి కృష్ణ మాదిగ, చిన్న రాజన్న మాదిగ, నక్క అంజన్న మాదిగ, జీడి సారంగం మాదిగ, గొడిశల దశరథం మాదిగ, చిప్పకుర్తి మల్లేష్ మాదిగ, రాసపాక మల్లేష్ మాదిగ, పిట్టల సత్యనారాయణ మాదిగ, అయిల్ల గణేష్ మాదిగ, దాసరి శంకర్ మాదిగ, క్రాంతి మాదిగ, గాలిపల్లి సత్యనారాయణ మాదిగ, ఇడిగిరాల అరుణ్ మాదిగ, చెన్నూరి విష్ణు మాదిగ, తదితరులు పాల్గొన్నారు

## డోర్ టు డోర్ ఓటర్స్ ను కలిసి చేయి గుర్తుకే వేయాలి ఓటర్లు కలసి

## కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ చే గుర్తుకే ఓటేసి గెలిపించండి ప్రచారం...

**నవీన్ యాదవ్ గెలుపు కు ఇంటింటా ప్రచారం 200 మంది సేవాదళ్ నాయకులతో ప్రచారం...**

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో సోమాజిగూడ డివిజన్ ఎల్లారెడ్డి గూడ ఏరియాలోరాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కొరకు ఇంటింటా ప్రచారం. కాంగ్రెస్సేవాదళ్ ఆధ్వర్యంలో 200 మంది సేవాదళ్ నాయకులతో ప్రచార కార్యక్రమం లో ఉదయం 10 గంటలకు నుండి డోర్ టు డోర్ ఓటర్స్ ను కలిసి చేయి గుర్తుకే వేయాలి ఓటర్లు కలసి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ చే గుర్తుకే ఓటేయాలని ప్రజలకు కోరడం జరిగింది. సేవాదళ్ ఇన్చార్జి పిసిసి ఉపాధ్యక్షులు పాల్గొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఉచిత బస్సు మహిళలకు 200 యూనిట్లు



కరెంటు మాఫీ రైతు రుణమాఫీ రేషన్ కార్డులు సన్నబియ్యం ఎన్నో కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం యనమల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి గారి నాయకత్వంలో వర్యులుగారి మంత్రివర్యులు శ్రీధర్ బాబు అద్దూరు లక్ష్మణ్ రియాజ్ గారు స్థానిక కార్పొరేటర్ సంగీత యాదవ్ నాయకత్వంలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయి రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఇంకా మరెన్నో కార్యక్రమాలు తీసుకుంటారని కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కొరకు కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో మీటింగ్ నిర్వహించి మీటింగ్ నిర్వహించి ప్రచార కార్యక్రమం జరుగుతుంది ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదాల జనరల్ సెక్రెటరీ జూబ్లీహిల్స్ ఎన్నికల ఇన్చార్జ్ సురేందర్ గారు జూబ్లీహిల్స్ నియోజకవర్గం అధ్యక్షులు శేఖర్ రాష్ట్ర సేవాదళ కార్యదర్శి సోమాజిగూడ డివిజన్ ఇంచార్జ్. పిట్టల బాలరాజ్. రాష్ట్ర సేవాదళ్ బృందం సురేష్ అబు బాకర్ ఇఫ్తార వాజిద్ రాష్ట్ర జయం సెక్రటరీ సుబ్బార్ శ్రీనివాస్ మహిళా నాయకురాలు జ్యోతి కో ఇంచార్జ్ శకుంతల రెడ్డి. సేవాదళ్ నాయకురాలు ప్రమీల నీలిమ సునీత ప్రకాష్ రాష్ట్ర కాంగ్రెస్ పీసీసీ అబ్జర్వేర పోత్నాక్ ప్రమోద్ కుమార్ పిసిసి జనరల్ సెక్రెటరీ కసుబా శ్రీనివాస్ రాచమల్ల రమేష్ మాజీ కౌన్సిలర్ శ్రీదేవి బోనగిరి పట్టణ సేవాదాల అధ్యక్షులు ధాకూరి ప్రకాష్ సేవాదళ్ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు ఏం డి అఖిల్ కళ్యాణ్ ఎండి సిరాజ్ శ్రీనివాస్ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ రోడ్డును బాగు చేయలని ఆందోళన

**స్వయంగ సొంత నిధులతో గుంతలు పుడ్చిన గాజీపూర్ మాజి సర్పంచ్ వీరప్ప**

జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (నవంబర్ 7)

తాండూరు సంగారెడ్డి ప్రధాన జాతీయ రహదారిపై గాజీపూర్ పెట్రోల్ పంపు వద్ద నుండి గాజీపూర్ గ్రామం వరకు ఎర్పడిన గుంతలను గాజీపూర్ బిఆర్ఎస్ పార్టీ మాజీసర్పంచ్ వీరప్ప తన సొంత ఖర్చులతో (కంకర, మట్టితో) గ్రామస్థులతో కలిసి గుంతలను పుడ్చడం జరిగింది.కాంగ్రెస్



మోసపూరిత హామీలను ఇచ్చి నేరవేర్చడంలో విఫలమైనదని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ కు ప్రజలు గుణపాఠం చెప్పడానికి సిద్దంగా ఉన్నారని అన్నారు.వద్దు రా నాయన కాంగ్రెస్ పాలన అంటూ నినాదాలు చేసారు.చేవెళ్ల మిర్జాగూడ బస్సు ప్రమాదం లో తాండూరు వాసులు 13 మంది మృతి చెందడం బాధకరమైన విషయం అని అన్నారు.ప్రమాదలు జరిగిన తర్వాత స్పందించడం కంటే ప్రమాదాలు జరగక ముందే స్పందించి పెద్దేముల్ తాండూరు రోడ్డును బాగు చేయలని గాజీపూర్ గ్రామస్తులు కోరారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ముస్తఫా,లాలు యాదవ్, వెంకటేష్ గౌడ్,రఘు చారి,ఎల్లప్ప,వెంకట సాయి, మహేష్,అంజి,ఉపసర్పంచ్ వెంకటయ్య గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పంక ఊరేగింపు

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :

భువనగిరి పట్టణం లోని స్థానిక ఖాజి మొహుల్ల హజరత్ జమాల్ ఉల్ బహార్ దర్గా పంక ఊరేగింపు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లొ ముఖ్య అతిగా జిల్లా గ్రంధాలయం చైర్మన్ అవేస్ చిస్తీ పాల్గున్ని పంక ఊరేగింపు ను ప్రారంభించరు ఈ సందర్భంగా



వారు మాట్లాడు తు భువనగిరి పట్టణం లొ గత కొన్ని ఏండ్లు నుండి ఈ పంక కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్న దర్గా కమిటీ కి శు



భాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమం లొ పప్పు సిద్దిక్ మైసన్ ఔన్ తదితరులు పాల్గున్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న ఎస్ఐ రాహుల్ రెడ్డి

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (నవంబర్ 7)

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి భారత్ పెట్రోల్ బంక్ వద్ద ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేశారు హెల్మెట్ లేనివారికి హెల్మెట్ లేకుండా వెకిల్ నడ పరారదని ప్రమాదం జరిగితే మిమ్మల్ని నమ్ముకుని బతుకుతున్న




మీ ఇంట్లో వాళ్ళ పరిస్థితి ఏంటి ? హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి అని అవగాహన కల్పించారు డ్రింక్ చేసి వాహనాలు నడిపితే ప్రమాదాలు జరుగుతున్నాయని డ్రింక్ చేసి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురవుతున్నారు అని డ్రింక్ చేసి నడిపిన వారికి ఫైన్లు వేశారు ఎస్సై గారి వెంట హెడ్ కానిస్టేబుల్ షబ్బీర్ కానిస్టేబుల్ దినేష్ లు పాల్గొన్నారు

## తెలంగాణ డిజిపి ని కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే

జగిత్యాల నవంబర్ 07 జన సముద్రం జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డిజిపిగా నూతనంగా నియామకం అయిన శివధర్ రెడ్డి ఐపిఎస్ ను కార్యాలయం లో మర్యాదపూర్వకం గా కలిసీ పుష్ప గుచ్ఛన్ని అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వందేమాతరం గేయాలాపన

జనసముద్రం న్యూస్ నవంబర్: 07 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

శుక్రవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ గేయం వందేమాతరానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వందే మాతరం జాతీయ గేయాన్ని సామూహికంగా ఆలపించే కార్యక్రమం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల



మేరకు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీస్ కార్యాలయంతో పాటు అన్ని పోలీస్ స్టేషన్లలో వందేమాతర గేయాన్ని అధికారులు సిబ్బంది ఆలపించారు భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని ఐక్యతను పెంపొందిస్తున్న వందేమాతర గీతం 150 సంవత్సరాల వేడుకలలో భాగంగా సామూహికంగా ఆలపించడం జరిగింది అని అధికారులు తెలిపారు

## అంత్యక్రియలు చేయాలంటే మత్తడి దాటాల్సిందే..

**జమ్మికుంట మండలం వావిలాల గ్రామస్తుల బాధలు**

జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 07

వర్షాకాలంలో చావు రావద్దు దేవుడా అంటూ జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామస్థులు మొక్కే పరిస్థితి వచ్చింది. ఆ ఊరిలో కట్టిన స్మశాన వాటిక చెరువు అవతల ఉంటుంది. వర్షాకాలంలో మత్తడిపడితే దాటలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఇక గురువారం గ్రామంలోని కుల పెద్ద మరణించాడు. అతన్ని దహనం చేయడానికి దారి లేకపోవడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని మత్తడి దాటారు. అధికారులు స్పందించి, ఈ ప్రాంతంలో వంతెన నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నవీన్ యాదవ్ తో ప్రచారంలో పాల్గొన్న మల్కాజిగిరి నాయకులు

మేడ్చల్ మల్కాజిగిరి: జనసముద్రం న్యూస్..

జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు శుక్రవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలిసి ప్రచారంలో పాల్గొన్న మల్కాజిగిరి బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, గౌతమ్ నగర్ డివిజన్ అధ్యక్షుడు వైనాల ప్రవీణ్, ఇతర నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కుమారుని వివాహానికి హాజరైన గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు

యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.07)

జనసముద్రం న్యూస్ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి - కిరణ్ జ్యోతి దంపతుల కుమారుడు శ్రీరామ్ రెడ్డి - రుచితల వివాహమునకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి,శు భాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మాజీ ఎంపీపీ,మాజీ జెడ్పీటిసి



గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతుల.ఈ వేడుకలో జియాపల్లి మాజీ ఎంపీటీసీ మన్నె బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కొండ మల్లేపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిత తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**రోడ్డు ప్రమాదాల పైన ప్రత్యేక దృష్టి సారించి నివారణ చర్యలు తీసుకోవాలి**

**గ్రామ పోలీసు అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా పని చేయాలి**

**శాంతి భద్రతల పరిరక్షణకు అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలు అందుబాటులో ఉంటూ పని చేయాలి**

జన సముద్రం న్యూస్. నవంబర్. 7.నల్గొండ జిల్లా. కొండమల్లేపల్లి





దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలో కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిత తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని పరిసరాలు,స్థితిగతులు గురించి యస్.ఐ ను అడిగి తెలుసుకుని రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్,స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలు, సిబ్బందికి కేటాయించిన కిట్లను పరిశీలించడం జరిగింది.స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివరాలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని దర్యాప్తులో ఉన్న కేసులను సమగ్ర విచారణ చేపట్టి చట్టప్రకారం శిక్ష పడే విధంగా కృషి చేయాలని అన్నారు. గ్రామ పోలీసు అధికారులు ప్రతీ రోజు గ్రామానికి సందర్శించి ప్రజలతో మమేకం అవుతూ నేర నియంత్రణకు కృషి చేయాలని అన్నారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు నేర నియంత్రణకు కృషి చేయాలని, బ్లూ కోల్ట్ , పెట్రో కార్ డ్యూటీ లో ఉన్నప్పుడు 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని,స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు,ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది పని చేయాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి,అక్రమ ఇసుక రవాణా, పిడియస్ రైస్ అక్రమ రవాణా,జూదం లాంటి వాటిపై ఉక్కుపాదం మోపాలని , అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచాలని ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు,ఓవర్ స్పీడ్,ట్రిపుల్ డ్రైవింగ్,మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మౌనిక ఐపీఎస్, సీఐ నవీన్ కుమార్ ఎస్.ఐ రమేష్ మరియు స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# వందేమాతరం" సామూహిక గీతాలాపన

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 07 :





మహబూబాబాద్, మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ వందే మాతరం" జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఆ గీతాన్ని సామూహిక గానం చేయడం జరిగింది, కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ జిల్లా అధికారులు, అన్ని విభాగాల సిబ్బందితో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్, గీతాన్ని ఆలపించారు,

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణామూర్తి, హార్టికల్చర్ అధికారి మరియన్నా, బిసి, ఎస్సీ ,మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు శ్రీనివాసరావు, శ్రీనివాస్, డీఎంసివిల్ సప్లై కృష్ణవేణి, మైన్స్ ఏడి వెంకటరమణ, టీఎన్జీవోస్ జేఏసీ చైర్మన్ వడ్డబోయిన శ్రీనివాస్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, మెప్మా విజయ, విజయ కుమారి, మురళి, ఆర్.శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, కొప్పు ప్రసాద్, సక్కుబాయి, కిషోర్, అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో లేబర్ కార్డుల పంపిణీ

మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 7



మహాబూబాబాద్ పట్టణ పరిధిలో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి పథకాల్లో ఒకటైన అసంఘటిత రంగ కార్మికుల పథకం లో భాగంగా భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు న్యాయ సేవల అమలు విషయమై జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మహబూబాబాద్ వారి సహాకారంతో మహబూబాబాద్ రైల్వే స్టేషన్ ఎదురుగా గల భవన నిర్మాణ కార్మికుల అడ్డాలో అర్హులై న్యాయ సేవాధికార సంస్థను ఆశ్రయించిన భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. జిల్లా న్యాయసేవా అధికార సంస్థకు చెందిన చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ దాసరి నాగేశ్వరరావు కార్మికులకు లేబర్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది . సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్మాణ రంగంలో పనిచేసే ప్రతీ కార్మికుడు విధిగా లేబర్ కార్డును తీసుకోవాలని, ఈ కార్డు వలన వచ్చేటువంటి లబ్ధినీ ప్రతి కార్మికుడు పొందాలని, ఈ కార్డును తీసుకొనుటకు కార్మికులు ఏజెంట్లను ఆశ్రయించవద్దని న్యాయ సేవాధికార సంస్థను ఆశ్రయిస్తే వారు కార్మిక శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని లేబర్ కార్డులను వచ్చే విధంగా చేస్తామని భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులతో పాటు నిర్మాణరంగంలో ఇతర పనులు చేసే కార్మికులకు కూడా కార్డులు లభిస్తాయి అని కాబట్టి ప్రతి కార్మికుడు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తద్వారా పొందేటువంటి లబ్ధి కార్మికులకు వారిమీద ఆడపడిన వారి కుటుంబాలకు రక్షణ కల్పిస్తుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాజ్ కృష్ణ న్యాయవాది మోహన్, కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్ పిట్టల బుచ్చిరామారావు పార లీగల్ వాలంటీర్లు మేకల శ్రీనివాసు, కమటం యుగంధర్ లు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో ప్రతిభ సాధించిన రాజోలు విద్యార్థులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 7



మహాబూబాబాద్ జిల్లా లో ఉమ్మడి ఆంధ్రా ప్రదేశ్ మాజీ చీఫ్ సెక్రటరీ మోహన్ కందా సారధ్యంలో వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హ్యూమన్ డెవలప్మెంట్ ఇండెక్స్ అనే అంశం మీద అక్టోబర్ 16 న వర్చువల్ గా నిర్వహించిన రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీల్లో పాల్గొని, శుక్రవారం ప్రకటించిన ఫలితాలలో జెడ్ పి హెచ్ ఎస్ రాజోలు పాఠశాల విద్యార్థులు విష్ణుప్రియ వినయ్ కుమార్ మరియు సందీప్ లు ఉత్తమ ప్రతిభ కనబరిచి మూడవ స్థానాన్ని సాధించి 27 వేల నగదు బహుమతి మరియు ప్రశంస పత్రం అందుకోవటం జరిగింది. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను మరియు గైడ్ టీచర్లైన కిషన్ మరియు నరేష్ లను ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు దామోదర్ అభినందిస్తూ విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎపిపిసి చైర్ పర్సన్ ఈశ్వరి మరియు ఉపాధ్యాయులు మోహన్, భీకు,సురేష్, రాజేశ్వరి, వసంత, కాశీనాథ్, సతీష్ కుమార్, కిరణ్ కుమార్ మరియు ప్రభాకర్ లు పాల్గొని అభినందించారు.

## మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి ద్వాదశ దినకర్మకు హాజరైన బి ఆర్ ఎస్ నాయకులు

జన సముద్రం న్యూస్ కోహెడ నవంబర్ 7:

( కోహెడ ప్రసాదరావు)



మాజీమంత్రి హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు ద్వదశ దినకర్మ కు మండల పరిషత్ మాజీ అధ్యక్షులు తిప్పారపు శ్రీకాంత్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు తరలి వెళ్లారు. మాజీమంత్రి హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు వయోభారంతో ఇటీవల అనారోగ్యం పాలై మృతి చెందగా గురువారం హైదరాబాద్ లోని ఆయన స్వగృహంలో ద్వాదశ దినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక మండల పరిషత్ మాజీ అధ్యక్షులు తిప్పారపు శ్రీకాంత్ , మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు తడకల రాజిరెడ్డి, నాయకులు తిరపతి లు కలిసి వెళ్లారు. మాజీ మంత్రి హరీష్ రావు పితృవియోగముతో ఉన్నందున ఆయనను పరామర్శించారు. అలాగే ఆయన తండ్రి ద్వాదశ దిన కార్యక్రమంలో పాల్గొని వచ్చినట్లు వెల్లడించారు.

# సెయింట్ థామస్ అల్టిట్యూడ్ హైస్కూల్లో వందేమాతరం 150 ఏళ్లసంబరాలు

**సు రాజ్యానికి స్ఫూర్తి మంత్రం వందేమాతరం**

**పాఠశాల కరస్పాండెంట్ పుస్కూరి కార్తీక్ రావు**

జనసముద్రం న్యూస్ 07 నవంబర్ ఎల్కతుర్తి మండలం





స్వాతంత్ర్య సమరయోధుల గుండెల్లో జ్వాల రేపిన వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, ఎల్కతుర్తి మండలంలోని సెయింట్ థామస్ అల్టిట్యూడ్ హైస్కూల్ ప్రాంగణంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు వందేమాతరం గేయాన్ని ఆలపించి, దేశభక్తి గీతాలు, నృత్యాలు, వక్తృత్వ పోటీలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలను మరింత విశిష్టంగా తీర్చిదిద్దారు.పాఠశాల కరస్పాండెంట్ పుస్కూరి కార్తీక్ రావు మాట్లాడుతూ.. బంకిమ్ చంద్ర చట్టర్జీ రచించిన వందేమాతరం గీతం భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ఆత్మగా నిలిచింది.ఇది కేవలం గేయం కాదు, మన సురాజ్యానికి స్ఫూర్తి మంత్రం.

స్వాతంత్ర్య సమరంలో కోట్లాది భారతీయుల గుండెల్లో ధైర్యం నింపిన ఈ గీతం ప్రతి విద్యార్థి హృదయంలో దేశభక్తిని నింపాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నవీన్, వైస్ ప్రిన్సిపల్ మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రే తిరుపతి, ఉపాధ్యాయులు ఆశా బేగం, సురేష్, రమేష్, సరిత, లావణ్య, మమతా, కవిత, శ్వేత, కావ్య, అనుష, స్వప్న, రమ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## టి స్యాట్, టి.యస్.జి .హెచ్.యం.ఎ ఆధ్వర్యంలో మండల స్థాయిలో క్విజ్ కాంపిటేషన్ పోటీల నిర్వహణ

**జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాల విద్యార్థుల కు ద్వితీయ స్థానం.**

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 7 నవంబర్







తేదీ: 7- నవంబర్-2025 శుక్రవారం రోజున టి స్యాట్, టి.యస్.జి. హెచ్.ఎం.ఎ. ఆధ్వర్యంలో మండల స్థాయిలో ఉపన్యాస పోటీలు, క్విజ్ కాంపిటీషన్ పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది.మండలంలోని 11 పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. పోటీలలో జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు క్విజ్, ఉపన్యాసం పోటీలలో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు.జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు టి. రాజు, యం.సాయికృష్ణ, టి. సంతోష్, యస్. జయదీప్ తదితరులు క్విజ్, ఉపన్యాస పోటీలలో పాల్గొని మండలంలో ద్వితీయ స్థానంలో నిలిచారని, పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చే దిశగా విద్యార్థులు నడుచు కుంటున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల ప్రతిభా సామర్థ్యాలను, నైపుణ్యాలను కొనియాడారు.మండల విద్యాశాఖ అధికారిణి హేమలత మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలంటే పుస్తక పఠనం, స్వీయ అభ్యసనం అలవర్చుకోవాలని సూచించారు.విద్యార్థులు ద్వితీయ స్థానంలో బహుమతులు పొందడంపై ప్రధానోపాధ్యాయులు బాదం సూరేష్ బాబు తో పాటుగా ఉపాధ్యాయ సిబ్బంది టి. సంతోష్ కుమార్, రవీందర్ రెడ్డి, పి. చంద్ర శేఖర్, ఏసుమని, ప్రభాకర్ రెడ్డి, వనజ, సమ్మయ్య, యం. స్వామి, విజయ, శైలజ, యం. శ్రీనివాస్, కె. సంపత్, ప్రభాకర్, వరదరాజు,లక్ష్మి, రాం.రాజయ్య, ఎల్లయ్య, జి. తిరుమల, స్వరూప రాణి తదితరులు విద్యార్థులను ప్రశంసించారు. పాఠశాలను ప్రయోగశాలగా మార్చుకొని, సన్మార్గమున నడుచుకోవాలని కోరుతూ విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికేట్స్ అందజేసినారు.

## బాధిత కుటుంబాలకు "మెపా" అండగా ఉంటుంది : పులి దేవేందర్ ముదిరాజ్.

ములుగు నియోజకవర్గం, నవంబర్ 7,జన సముద్రం న్యూస్.



మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్ తండ్రి అయిన పొన్నం సారయ్య ముదిరాజ్ ఇటీవల గుండెపోటు'తో మృతి చెందిన సందర్భంగ రాజపల్లె లోని వారి నివాసానికి వెళ్ళి పొన్నం సారయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి, వారి కుమారులు పొన్నం రాజు, కృష్ణ ముదిరాజ్ కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చడం జరిగింది.ఈ సందర్భంగా మెపా రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.....కష్టం వచ్చిన కుటుంబాలకు మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, రాజు, కృష్ణ కుటుంబానికి భరోసానిచ్చారు.అలాగే మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్ మాట్లాడుతూ పొన్నం సారయ్య ముదిరాజ్ మృతి చాలా బాధాకరం, సారయ్య ఎక్కడ ఉన్న అతని ఆత్మ శాంతిచాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుడిని కోరుకుంటూ, ఆపదలో ఉన్న ముదిరాజ్ కుటుంబాలకు మెపా అండగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెపా ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు , జిల్లా ఉపాధ్యక్షుడు భూమ నరేష్ , చొప్పరి రాజేందర్ , తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజెన్స్ జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా హరి అశోక్ కుమార్

**జగిత్యాల నవంబర్ 07 జన సముద్రం జిల్లా ప్రతినిధి**

రాష్ట్రములో సీనియర్ సిటిజెన్స్ హక్కుల పరిరక్షణకు, సమస్యల పరిష్కారానికి సీనియర్ సిటిజెన్స్ కమిషన్ ఏర్పాటు చేయాలని టాస్కా రాష్ట్ర అధ్యక్షులు పి. నర్సింహా రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో 10వ జిల్లా సర్వ సభ్యుల ప్రతినిధి మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గానికి ఎన్నికలు 2025-2028 కాలానికి ఏకగ్రీవంగా ఎన్నికయిన జిల్లా కార్యనిర్వాహక కమిటీని రాష్ట్ర అధ్యక్షులు పి. నర్సింహా రావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికల అధికారిగా తోట గ్యానేశ్వర్, సహాయ ఎన్నికల అధికారిగా పి. సీ. హన్మంత్ రెడ్డి లు వ్యవహారించారు.. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 46 మంది సీనియర్ సిటిజెన్లను నర్సింహా రావు చేతులమీదుగా సన్మానించారు. నూతన కమిటీ



జిల్లా అధ్యక్షులుగా హరి అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరీశెట్టి విశ్వనాథము, ఉపాధ్యక్షులు గా బొల్లం విజయ్, పూసాల అశోక్ రావు, కోశాధికారి గా వెల్మల ప్రకాష్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి గా బొబ్బటి కరుణ, సంయుక్త కార్యదర్శులుగా దిండిగాల విఠల్, ఎం. డి. యాకూబ్, కార్యవర్గ సభ్యులు గా రాజ్ గోపాల్ చారి, కే. గంగాధర్, దుబ్బెశం, స్వామి, గంగారెడ్డి, బాపురెడ్డి, నాయిని సంజీవరావ్, తదితరులు ఎన్నికయ్యారు.
ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా విచ్చేసిన టాస్కా రాష్ట్ర అధ్యక్షులు నర్సింహారావు మాట్లాడుతూ సీనియర్ సిటిజెన్స్ కోసం ప్రత్యేకంగా శాఖ ఏర్పాటు చేయాలని, ఆర్టీసీ బస్సుల్లో 50 శాతం రాయితీ ఇవ్వాలని, హెల్ప్ లైన్ ను ప్రభుత్వమే నిర్వహించాలని, సవరణ జీవో. 40 ని రద్దు చేయాలని, వయోదికుల హెల్ప్ లైన్ ను ప్రభుత్వమే నిర్వహించాలని, రాష్ట్ర ప్రభుత్వంను, రైల్వే చార్జీల్లో రాయితీని పునరుద్దరణ చేయాలని, సవరణ బిల్లు 2019 ని పార్లమెంట్ లో ఆమోదింప చేయాలని, వయోధుకుల సంక్షేమ ముకు కేంద్రం అధిక నిధులు కేటాయించాలని తదితర 10డిమాండ్లను పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.
ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్య నారాయణ చౌదరి, కోశాది కారి తోట గ్యానేశ్వర్, రాష్ట్ర కార్యదర్శి మాజీ మున్సిపల్ చైర్మన్ జీ. ఆర్. దేశాయ్, ఉపాధ్యక్షులు పి. సీ. హన్మంత్ రెడ్డి, జగిత్యాల, జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, జగిత్యాల కోరుట్ల, మెట్ పల్లి డివిజన్ల, మండలాల, గ్రామాలనుండి ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ పోరాటాలతోనే విద్యారంగా సమస్యలు పరిష్కారం

## యుటిఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి

**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 7**

ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ పట్టణ ఐదవ మహాసభ నిర్వహణ ఎస్ఎఫ్ఐ పోరాటాలతోనే విద్యారంగ సమస్యలు పరిష్కారం అవుతాయని యుటిఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి అన్నారు ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ పట్టణ ఐదవ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చదువుల్లో మతోన్మాదాన్ని పెంపొందించే



విధంగా ఉందని వారూ మండిపడ్డారు బిజెపి పాలనలో వివిధ రాష్ట్రాలలో అమ్మాయిల పైన మహిళల పైన అత్యాచారాలు పెరిగిపోయాయి అని అన్నారు విద్యారంగ సమస్యలు దేశవ్యాప్తంగా పెరిగిపోతున్నాయని తెలిపారు విద్యారంగ సమస్యలు పరిష్కారం కావాలంటే ఎస్ఎఫ్ఐ పోరాటాలతోనే సాధ్యమవుతుందని తెలియజేశారు అనంతరం ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు రాష్ట్రంలో గురుకులాలలో విద్యార్థుల మరణాలు పెరిగిపోతున్నాయని వారు చెప్పారు రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 8500 కోట్లు స్కాలర్షిప్స్ ను ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు పట్టణ కమిటీ జిల్లా కేంద్రంలో ఉన్న విద్యారంగ సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భాష పవన్ గుండ్ల రాకేష్ నాయకులు వంశీ వరుణ్ తాజ్ సాయి నవీన్ తదితరులు పాల్గొన్నారు

# కరాటే మాస్టర్ డాక్టర్ బొల్లి ఐలయ్యకు హీరో సుమన్ చేతుల మీదుగా ఘన సన్మానం..

## జాతీయస్థాయిలో కరాటే లో విద్యార్థులను ప్రోత్సహిస్తున్న ఐలయ్య..
## ఐలయ్య ను అభినందించిన హీరో సుమన్..

**చిగురుమామిడి జనసముద్రం న్యూస్ నవంబర్ 7:**

ప్రముఖ కరాటే మాస్టర్ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన డాక్టర్ బొల్లి ఐలయ్య విద్యార్థులను కరాటేలో ప్రోత్సహిస్తూ జాతీయస్థాయిలో రాణిస్తున్న తరుణంలో ప్రముఖ హీరో సుమన్ చేతుల మీదుగా శుక్రవారం ఘనంగా సన్మానం జరిగింది. కరాటే గ్రాండ్ మాస్టర్ డాక్టర్ బొల్లి ఐలయ్య ముదిరాజ్ కు హీరో సుమన్ చేతుల మీదుగా సన్మానం జరగడం చాలా సంతోషంగా ఉందని వారి అభిమానులు






చెబుతున్నారు. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియం ఇండోర్ స్టేడియంలో నేషనల్ లెవెల్ కరాటే టోర్నమెంట్ విజయవంతంగా జరగడంలో ఐలయ్య ముఖ్య పాత్ర పోషించారు. ఈ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా సినీస్టార్ సుమన్ చీఫ్ గెస్ట్ గా కరీంనగర్ కు హాజరయ్యారు. ఎంతోమంది విద్యార్థులకు కరాటే నేర్పి వారిని జాతీయస్థాయిలో రాణించేలా ఐలయ్య ఎంతో కృషి చేస్తున్నారని, ప్రముఖ హీరో సుమన్ చేతుల మీదుగా సన్మానం జరగడం ఎంతో సంతోషంగా ఉందని వారి అభిమానులు, సన్నిహితులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ టోర్నమెంట్ లో టోర్నమెంట్ ఆర్గనైజర్లుగా శ్రీనివాస్, ప్రవీణ్, వసంత్ కుమార్, రాజిరెడ్డి, సురభి వేణుగోపాల్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో చిగురుమామిడి మండలానికి చెందిన కరాటే మాస్టర్లు బండారుపల్లి రమేష్, దెంచనోజు భానుతేజ, నాయకపు రవితేజ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ సలహాలు పాటిస్తే మంచి దిగుబడి : ఏ డి ఏ తాతారావు.

**పినపాక, నవంబర్ 7, జన సముద్రం న్యూస్.**

పినపాక మండలంలోని రైతులు సాంకేతిక సలహాలను అనుసరించి ఆధునిక వ్యవసాయ పద్ధతులతో మంచి ఫలితాలను సాధిస్తున్నారని జిల్లా వ్యవసాయ సహాయ అధికారి తాతారావు అన్నారు. శుక్రవారం ఆయన పినపాక మండలంలో ఏఈఓ రమేష్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం పథకంలో భాగంగా పినపాక గ్రామానికి చెందిన రైతు శ్రీ ఎల్లు సతిరెడ్డి డబ్ల్యూజిఎల్-44 (సిద్ధి) రకం వరి వంగడం సాగు చేశారన్నారు. ఈ రకం పంట ఈ సీజన్లో వచ్చిన అధిక వర్షాలు, కంకి నల్లి, మెడ విరుపు, ఆకుముడత వంటి తెగుళ్లను సమర్థవంతంగా తట్టుకొని, మిగతా వంగడాల



కంటే అధిక దిగుబడి ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా రైతు సతిరెడ్డి మాట్లాడుతూ ఈ రకం ద్వారా ఎకరాకు 48 బస్తాల వరకు దిగుబడి వచ్చిందన్నారు. తెగుళ్లు ఉన్నప్పటికీ పంట బాగా పండిందని. ఈ ధాన్యాన్ని కుటుంబ వినియోగం కోసం వాడుకుంటానని అని సంతోషం వ్యక్తం చేశారు.
అలాగే సీతంపేట గ్రామానికి చెందిన సాల్వేరు రఘుపతి రావు కూడా వ్యవసాయ శాఖ సూచన మేరకు అదే రకం వంగడాన్ని కరివేద



విధానంలో ప్రయోగాత్మకంగా సాగు చేశారు. గత 40 ఏళ్లుగా వ్యవసాయం చేస్తున్న ఆయన మాట్లాడుతూ ఇంత చక్కగా పంట ఎప్పుడూ చూడలేదన్నారు. తెగుళ్లు వచ్చినా పంట బలంగా నిలిచిందని. మంచి కంకులు వచ్చాయని, బెరుకులు లేవని తెలిపారు. వచ్చే వానాకాలంలో తోటి రైతులకు ఈ విత్తనాలను స్వయంగా సరఫరా చేయాలనుకుంటున్నానని అని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ,ప్రైవేటు కార్యాలయాల్లో వందేమాతర గీతం సామూహిక గానం.

**పినపాక, నవంబర్ 7, జనసముద్రం న్యూస్.**

వందేమాతరం గీతం ప్రాధాన్యతను చాటి చెప్పేందుకే సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తహసిల్దార్ గోపాల కృష్ణ, ఎంపీడీవో సంకీర్త్, ఎంపీఓ వెంకటేశ్వరరావు, సిఐ



వెంకటేశ్వరరావు లు అన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ బంకిమ్ చంద్ర ఛటర్జీ వందే మాతరం జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వందేమాతరం గీతాన్ని సామూహిక గానం చేశామన్నారు. అంతేకాక పలు ప్రైవేట్ ,ప్రభుత్వ కార్యాలయాలలో, అన్ని పాఠశాలల్లో వందేమాతరం గీతం ఆలాపన చేశారు. అనంతరం తహసిల్దార్ గోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు ఈ గీతం ఎంతగానో దోహదపడుతుందని, వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా చేపట్టడం జరిగిందని తెలిపారు.

# జిహెచ్ఎంసి సిబ్బందితో ఎయిర్ ట్రేక్ యంత్రంతో డ్రైనేజ్ పూడికను క్లియర్ చేస్తున్న సిబ్బంది

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి నవంబర్ 8**

124 అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ మరియు గురుగోవింద్ సింగ్ నగర్ లలో డ్రైనేజీ లైన్ పుడుకపోయి డ్రైనేజి నీరు రోడ్డుపైన పొంగుతుదన్న విషయాన్ని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ జి.ఎచ్.ఎం.సి సిబ్బందితో ఎయిర్ టెక్ యంత్రం సహాయంతో పూడికను క్లియర్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో పారిశుధ్య సమస్య ఎక్కువగా ఉందని అన్నారు. చెత్తను రోడ్ల మీద లేదా బిల్డింగ్ ల మధ్యలో వేయడం వల్ల మీరు మీ పిల్లలు రోగాల



బారిన పడే అవకాశం ఉంది కాబట్టి.. మీరందరు మీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని, తడిచెత్తా మరియు పొడిచెత్తను వేరువేరుగా బస్తీకి వచ్చి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని సూచించారు. చెత్తను నాలాలలో గాని, రోడ్లమీద గాని, చెరువులలో గాని వేయవొద్దని ప్రజలను కోరారు. జి.ఎచ్.ఎం.సి సిబ్బంది మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు కలిసికట్టుగా పనిచేసి చెత్తను రోడ్లమీద వేయకుండా ప్రజలలో అవగాహన తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, రాందాస్ గౌడ్, యాదగిరి, సంగమేష్, రాజుగౌడ్, సత్యరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోలింగ్ బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి

## 100 డయల్ నకు ఫోన్ రాగానే తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా ఉండాలి

## లక్ష్మిదేవిపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్

**జనసముద్రం న్యూస్ నవంబర్: 07 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**



శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించారు ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు పెండింగ్ లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు



తీసుకోవాలని సూచించారు ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు పెట్రోలింగ్ బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు పోలీస్ అధికారులు సిబ్బంది వృత్తిపరమైన మరియు వ్యక్తిగత సమస్యలను ఎలాంటివి తలెత్తినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు
ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు ఎస్సైలు రమణారెడ్డి చంద్రశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు

# వివిధ పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన మండల విద్యాధికారి

**జనసముద్రం న్యూస్, కరీంనగర్ నవంబర్ 07**

టి స్యాట్, టి ఎస్ జి హెచ్ ఎం ఎ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు హుజురాబాద్ లో శుక్రవారం మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన వివిధ పోటీలలో హుజురాబాద్ మండల పరిధిలోని పన్నెండు 12 జి హెచ్ ఎస్ /జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలు పాల్గొన్నాయి. ఇట్టి పోటీల ఆధారంగా బహుమతులు ప్రధానం చేశారు.



వ్యాస రచన పోటీలో మొదటి బహుమతిఎండి అజ్వనాజ్ 10వ తరగతి, జెడ్పిహెచ్ఎస్ చెల్పూర్, రెండో బహుమతి: ఎం శ్రీవల్లి 9వ తరగతి, జెడ్ పి హెచ్ ఎస్ సింగపూర్. ఎలోక్యూషన్ పోటీలో మొదటి బహుమతి కే గణేష్, 10వ తరగతి, జెడ్పిహెచ్ఎస్ చెల్పూర్,
రెండో బహుమతి.వి వర్షిత, 10వ తరగతి, జెడ్ పి హెచ్ ఎస్ జి హుజురాబాద్
క్విజ్ పోటీలో మొదటి బహుమతి
బి రాజ్ కుమార్, 10వ తరగతి, జెడ్పిహెచ్ఎస్ సిరసపల్లి,
రెండో బహుమతి: ఎం అభిమన్య 10వ తరగతి, జెడ్పిహెచ్ఎస్ బోర్నపల్లి, ఈ పోటీల విజయవంతమైన నిర్వహణకు స్థానిక ప్రధానోపాధ్యాయులు జి. సమ్మిరెడ్డి, టి ఎస్ జి హెచ్ ఎం ఎ రాష్ట్ర బాధ్యులు వి.శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు కైరున్నిసా బేగం ,మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సి ఆర్ పి లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుమారుని వివాహానికి హాజరైన పొట్టోల నవనీత శ్యామ్ గౌడ్ దంపతులు

**యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.07)జనసముద్రం న్యూస్ బీబీనగర్:-**

హైదరాబాదులోని హైటెక్స్ కన్వెన్షన్ లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుమారుడు శ్రీరామ్ రెడ్డి వివాహా వేడుకకు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల నవనీత శ్యామ్ గౌడ్ దంపతులు. ఈ వివాహ వేడుకలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు బద్దం వాసుదేవ రెడ్డి, దేశం విజయ్ తదితరులు పాల్గొన్నారు.



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శనివారం,నవంబర్, 08.2025

# వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సామూహిక వందేమాతర గేయాలపన.:హాజరైన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే .



**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (నవంబర్ 7)**
దేశ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో జాతీయ కవి, రచయిత బంకించంద్ర ఛటర్జీ గారు రచించిన
వందేమాతరం గేయం 150 ఏండ్లు అయిన సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్‌లో వందేమాతరం గేయాన్ని సమూహంగా ఆలపించాడం జరిగింది.
వందేమాతరం గేయాలపన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఇన్స్పెక్టర్ లు రవి నాగేశ్వరరావు మధుకర్ ఆర్.ఐ లు రమేష్ యాదగిరి ఎస్.ఐ లు కిరణ్ కుమార్ క్రాంతి కుమార్ రాజు,సాయి కిరణ్ జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు పోలీస్ సిబ్బంది హాజరై గీతలాపన చేశారు..

# వందేమాతరం గేయాలపన
## హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్.

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (నవంబర్ 7 )**
దేశ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గేయం 150 ఏండ్లు అయిన సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో వందేమాతరం
గేయాలపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.
వందేమాతరం గేయాలపన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ వివిధ శాఖల అధికారులు సిబ్బంది



విద్యార్థులు హాజరై గీతాలాపన చేశారు. .

# దాతలు ముందుకురావాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్




**సికింద్రాబాద్, జనసముద్రం న్యూస్,నవంబర్ 7:**
దైవ దర్శనాలకు వెల్లడానికి సహకరించే వారు తోడులేక ఇబ్బందులు పడుతున్న అనాధలకు, పేదలకు ఆర్టీసీ సంస్థ చేపట్టిన యాత్రదానం ఎంతో ఉపయోగకరంగా ఉందని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్. శ్రీగణేష్ తెలిపారు.

**- యాత్రదానం బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ కంటోన్మెంట్..**
**- యాత్రదానం అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి: డిపో మేనేజర్ శ్రీధర్**

శుక్రవారం 3వ వార్డు బాలంరాయికి చెందిన మహిళలు కాళేశ్వరం వెళ్లేందుకు ఏర్పాటు చేసిన ఆర్టీసీ చేపట్టిన యాత్రదానం బస్సును ఆయన ప్రారంభించారు.
ఈ సందర్భంగా కాళేశ్వరం వెళ్లే భక్తులు క్షేమంగా వెళ్లి లభంగా రావాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతు న్ని వేడుకున్నారు. యాత్రదాన వంటి కార్యక్రమానికి దాతలు ముందు కు వచ్చి పేదలకు తోడ్పాటును అందించాలన్నారు.
ఈ కార్యక్రమంలో రాణిగంజ్ డిపో మేనేజర్ ఏ. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# వేములపల్లి (50) లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి నవంబర్ 07**
, ఏలూరు ఎక్సైజ్ స్టేషన్ అధికారులు, చింతలపూడి స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది సంయుక్తంగా కలిసి ఎక్సైజ్ నేరములు కొరకు లింగపాలెం మండలం, తోచిలక గ్రామము లో ఎక్సైజ్ నేరములు , అనధికార మద్యం షాపులు (బెల్ట్ షాపు) నిర్వాహకుల పై దాడులు నిర్వహించగా చలమల వేంకటేశ్వర రావు అను వ్యక్తి వద్ద నుండి 180యంల్ పరిమాణం కలిగిన (9) డ్యూటీ పెయిడ్ (డీపీల్) మద్యం సీసాలను స్వాధీన పరచుకొని, ఆ వ్యక్తి పై కేసు నమోదు చేయడమైనది!
ఈ దాడులలో ఎన్ఫోర్స్మెంట్ ఏస్ అజయ్ కుమార్ సింగ్ , సి.ఐ భోగేశ్వర రావు, ఎస్.ఐ. బి.రాజేంద్ర , ఏలూరు స్టేషన్ స్టేషన్ ఎస్.ఐ. సుధీర్ , సిబ్బంది మరియు స్థానిక



చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్. ఐ.లు అబ్దుల్ ఖలీల్, జె.జగ్గారావు లు మరియు సిబ్బంది పాల్గొన్నారని చింతలపూడిఎక్సైజ్‌సి. ఐ అయిన పి.అశోక్ తెలిపినారు!




# తాడేపల్లిలో జగన్‌ను కలిసిన గంగాధర్.

**కొయ్యూరు,జనసముద్రం న్యూస్, నవంబర్, తేది 6**
ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగ రాష్ట్ర సంయుక్త కార్యదర్శుల సమావేశం తాడేపల్లి పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగింది.ఈ సమావేశానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగ రాష్ట్ర కార్యదర్శి రీమల గంగాధర్ (గంగన్న) పాల్గొన్నారు. సమావేశంలో విద్యార్థి విభాగ భవిష్యత్ కార్యాచరణ,విద్యార్థి సమస్యలు,పార్టీ బలోపేతం వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది.మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ "విద్యార్థి విభాగం మరింత శక్తివంతంగా,ప్రజల తరపున పోరాడే దిశగా ముందుకు సాగాలని,రాబోయే రోజుల్లో విద్యార్థుల సమస్యలపై కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ విద్యార్థి నాయకులు ప్రజల స్వరంగా నిలవాలి" పిలుపునిచ్చారని అన్నారు.ఈ సందర్బంగా గంగాధర్ మాట్లాడుతూ "జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తాను" అని తెలిపారు.

# వందేమాతర గీతం రచించి నేటికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి నవంబర్07**
చింతలపూడిలో ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంకించంద్ర చటోపాధ్యాయ రచించిన వందేమాతర గీతం ఆనాటి స్వాతంత్ర ఉద్యమంలో దేశాన్ని అంతటిని ఏకతాటిలో నడిపించడానికి ప్రేరణగా నిలిచిందని అన్నారు. నేటితరం విద్యార్థులు వందేమాతరం గీతం లో ఉన్న అర్థాన్ని తెలుసుకొని, అవసరమైన సమయాలలో దేశ ఔన్నత్యాన్ని, సార్వభౌమత్వాన్ని చాటాలని అన్నారు.
కార్యక్రమంలో 500 మీటర్ల ప్రత్యేక జాతీయ జెండాని విద్యార్థులు ప్రదర్శించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ చీదరాల. దుర్గా పార్వతీ మధుబాబు,బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాటూరి. చక్రధర్ రావు, ఉపాధ్యాయులు విద్యార్థులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.




# ఆరోగ్యమే మహాభాగ్యం: జిల్లా విద్యశాఖ అధికారి బ్రహ్మాజీ.




**కొయ్యూరు జనసముద్రం న్యూస్,నవంబర్, తేది 06**
అల్లూరి జిల్లా కేంద్రమైన పాడేరు తలార్సింగ్ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ ఆధ్వర్యంలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ( బి ఎస్ జి ) వ్యవస్థాపక దినోత్సవం నిర్వహించారు. బ్రహ్మాజీ మాట్లాడుతూ స్వాతంత్రానంతరం 1950 నవంబర్ 7న భారతదేశంలోని వివిధ స్కౌటింగ్ సంస్థలు విలీనమై ది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అనే ఏకీకృత సంస్థ ఏర్పడింది. ఈ చారిత్రక సంఘటనకు గుర్తుగా ఈ రోజు జరుపుకుంటారు.స్కౌటింగ్ మరియు గైడింగ్ ఉద్యమం యొక్క ముఖ్య ఆదర్శాలైన క్రమశిక్షణ, సేవా విలువలు మరి
యు ఐక్యతను యువతలో పెంపొందించడం ఈ దినోత్సవం యొక్క ప్రధాన లక్ష్యం అన్నారు. స్కౌట్స్ మరియు గైడ్స్ సభ్యులు, తమ సంస్థ యొక్క కార్యక్రమాలకు మద్దతుగా ప్రజా అవగాహన కోసం ప్రజలకు జెండా స్టిక్కర్లను పంపిణీ చేసి నిధులు సేకరించి స్కౌట్స్ మరియు గైడ్స్ జెండాను
ఎగురవేసి, సంస్థ ఉనికిని, ఆశయాలను గుర్తు చేసుకుంటన్నారు.
కార్యక్రమంఅనంతరం జాతీయ క్యాన్సర్ అవగాహన ర్యాలీ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులతో
నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ క్యాన్సర్ గురించి పూర్తి అవగాహన అవసరమని వ్యాధి రాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం క్యాన్సర్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాన్ని గుర్తు చేస్తుంది. విద్య, నివారణ మరియు ముందస్తు గుర్తింపు ద్వారా, ఈ వ్యాధి భారాన్ని తగ్గించడానికి మనం కలిసి పని చేయవచ్చు. కారణాలను గుర్తించడం మరియు నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవడం ద్వారా, క్యాన్సర్‌తో పోరాడడంలో మనం గణనీయమైన పురోగతి సాధించవచున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు టి.నాగేశ్వర రావు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రటరీ బాకా లవకుశ, సహాయక ఆచార్యులు వివేక వర్ధిని, వ్యాయామ ఉపాధ్యాయులు పి. సింహాచలం విద్యార్థులు పాల్గొన్నారు.

# కోర్టు కోర్టుకి తీర్పు తీర్పుకి మార్పులుండొచ్చు కానీ 5వ షెడ్యూల్డ్ లో ఎల్టీఆర్ కోర్టు, చట్టాలే మాత్రమే వర్తిస్తాయి: ఆదివాసీపార్టీ ఆదివాసి జెఏసి

**జనసముద్రం న్యూస్,నవంబర్, తేది 7**
అల్లూరి జిల్లా, పాడేరు కోర్టు కోర్టుకి తీర్పు తీర్పుకి మార్పులుండొచ్చు కానీ 5వ షెడ్యూల్డ్ ప్రాంతంలో ఎల్టీఆర్ కోర్టు, ఎల్టీఆర్ చట్టాలే మాత్రమే వర్తిస్తాయని భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మరియు ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ ఛైర్మన్ మొట్టడం రాజబాబు,ఆంద్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి జిల్లా చైర్మన్ రామారావుదొర అన్నారు.
వివరాల్లోకి వెళ్తే భారత రాజ్యాంగం లో 5 వ షెడ్యూల్డ్ ప్రాంతం,ఆర్టికల్ 244 (1) భూముల హక్కుల నిర్ధారణను తెలుపుతూ, అల్లూరి సీతా
రామరాజు జిల్లా ఏజెన్సీ ఏరియా ల్యాండ్ ట్రాన్స్ఫర్ అండ్ రెగ్యులేషన్ యాక్ట్ (భూబదాలయింపు నిషేధ చట్టం)1917 , 1/1959 , 1/1970, 1/1978 చట్టాలప్రకారం మాత్రమే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(గిరిజన సంక్షేమం)ఎస్ ఆర్ నెంబర్ ఇచ్చి కోర్టు నిర్వహించి గిరిజనేతరులు అన్యాక్రాంతం చేసిన భూములపై కోర్టు ఉత్తర్వులు ఇవ్వాలని,జిఓ ఎంఎస్ నెం57,సాధారణ పరిపాలన(ప్రత్యేకం-ఏ)శాఖ,ఆర్.సి.నెం24/టిఆర్ఐ/ఎస్పిఎంయూ-ఎల్టిఆర్ఎస్ మరియు పెసా/2017,
గిరిజన సంక్షేమ శాఖ,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తేదీ 13/10/2017,పెసా చట్టం 1998,రూల్స్-2011,5వ షెడ్యూల్డ్,ఆర్టికల్ 244(1),సమత వర్సెస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం1997,గౌరవ సుప్రీం కోర్టు ఆర్డర్ లను పట్టించుకోకుండా ఆర్సీ నెం:80/2023-ఎస్ఆర్, ప్రొసిడింగ్ ఆఫ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(గిరిజన సంక్షేమం,పాడేరు)తేది 20/06/2024 ఆడాకుల గ్రామం, కొయ్యూరు మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా నందు



కొంతమంది గిరిజనేతరులను వెబ్ ల్యాండ్ వారి పేర్లు నమోదు చేయాలని చెప్పారని,,మైదాన ప్రాంతం నుండి వలస వచ్చిన గిరిజనేతరులు ఈ 5 వ షెడ్యూల్డ్ ప్రాంతం లోని భూమిని చట్ట విరుద్ధంగా అన్యాక్రాంతం చేసి అనుభవిస్తున్నారని,
భారత రాజ్యాంగం ,పార్ట్ 10 ,ఆర్టికల్ 244 (1),5వ షెడ్యూల్డ్ పేరా 5 (2) (ఎ, బి) మరియు ఆర్టికల్ 19 (5) సంభందిత రాజ్యాంగ నిభందనలు , షెడ్యూల్డ్ ప్రాంతం అందలి భూ బదిలీ ,రక్షణల గురించి తెలియజేస్తున్నాయి.5వ షెడ్యూల్డ్ ప్రాంతం లోని గిరిజనేతరులు కలిగి ఉన్న భూముల చట్ట భద్రత నిర్ధారించుటకు విచారణ కోర్టుగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (గిరిజన సంక్షేమం), పాడేరు ని ఈ షెడ్యూల్డ్ ప్రాంతానికి నియమించి ఉన్నది. సదరు అధికారి ఏపీ ఏజెన్సీ ఏరియా , ల్యాండ్ ట్రాన్స్ఫర్ మరియు రెగ్యులేషన్ యాక్ట్ 1917 , 1/1959 , 1/1970, 1/1978 ప్రకారం ఏపీ ఎల్టీఆర్ రూల్స్ 1969 ప్రకారం సంభందిత భూమిని కలిగిన గిరిజనేతర వ్యక్తులకు నోటీసులు జారీ చేసి వాటికి ఎస్ ఆర్ నెంబర్లు ఇచ్చి, కేసు నమోదు చేసి ,తగిన ఆధారాలు పరిశీలించి మరియు సూచికలో తెలిపిన జిఓ ఎంఎస్ నెం 57 , ఎల్టీఆర్ గైడ్ లైన్స్, ఆర్సీ నెం 24 మరియు సమత వర్సెస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం జడ్జిమెంట్ 1997 సుప్రీంకోర్టు ఉత్తర్వులను పరిగణన లోనికి తీసుకుని కోర్టు ఉత్తర్వులు ఇవ్వవలసి ఉన్నది. కానీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (గిరిజన సంక్షేమం) ,పాడేరు వారు పై సూచికలలో ఉన్న చట్టాలను, నిభందనలను పాటించకుండా ఎటువంటి ఎస్ ఆర్ నెంబర్లు ఇవ్వకుండా కోర్టు నిర్వహించకుండానే ఉత్తర్వులు ఇచ్చారు,కనుక మమ్మల్ని కూడా పార్టీగా తీసుకుని ఎస్ ఆర్ నెంబర్లు ఇచ్చిస్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (గిరిజన సంక్షేమం) ,పాడేరు వారు సదరు భూములపై కోర్టు నిర్వహించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చుటకు అర్జీ పెట్టుచున్నామని, అప్పటి వరకు సదరు భూములపై ఎటువంటి హక్కు పత్రాలు మంజూరి చేయవద్దని , భూ హక్కులు నిర్ధారించే చట్టాలు ఏవి ఉన్నప్పటికి 5 వ షెడ్యూల్డ్ ప్రాంతంలో ఎల్టీఆర్ చట్టాలు , మిగిలిన చట్టాలను ఓవర్ రైడ్ చేస్తాయని జిల్లా కలెక్టర్ కి తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి కొయ్యూరు మండల కార్యదర్శి బూరుగు వెంకట్రావు,గిరిజన విద్యార్థి సంఘంనాయకులు కిషోర్,అనిల్,కామేశ్వర్రావు,బుజ్జి ,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక వందేమాతరం గేయాలాపన

**జనసముద్రంన్యూస్,బిక్కవోలు,నవంబర్:07**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం పందలపాక గ్రామంలోని శ్రీ పడాల పెద్ద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. వందేమాతర గేయం 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యాశాఖ ఆదేశాల మేరకు శనివారం ఉదయం 10 గంటలకు సామూహిక వందేమాతర గేయాలాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.
పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించగా, పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కోణాల సత్తిరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇద్దరూ కలిసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం భారతమాత మరియు వందేమాతర గేయ రచయిత బకించంద్ర చటర్జీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ -ఆంగ్లేయ పాలనను తిప్పికొట్టి భారతీయులను స్వాతంత్ర్య సమరంలో ఏకతాటిపైకి




తీసుకువచ్చినమహోన్నత నినాదం 'వందేమాతరం'. ఇది కేవలం గేయం కాదు...
దేశం మీద మమకారాన్ని రగిలించే జాతి గౌరవ గీతం అని అన్నారు.
ఆంగ్ల ఉపాధ్యాయులు వెంకటరమణ మాట్లాడుతూ -వందేమాతర గేయం స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రాణం పోసిన నినాదం. ప్రతి భారతీయుడు దీని స్ఫూర్తిని ఎప్పటికీ మరిచిపోవద్దు అని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ప్రతినిధి కర్రి వీర్రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులునాగబాబు, వీరభద్రం, వ్యాయామదర్శకులు ద్వారంపూడి యువరాజారెడ్డి, ద్వారంపూడి నాగభీమేశ్వరరెడ్డి,సాల సూరిబాబు, గుబ్బల వెంకటరెడ్డి,సోషల్ సీనియర్ ఉపాధ్యాయులు చిన్నం వెంకటకృష్ణారెడ్డి,ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# టిడిపి నాయకుడు నారాయణరాజును పరామర్శించిన మదన్ మోహన్

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 7**
కుర్నూతల పంచాయతీ వేంకట రాజు గారిపల్లె కు చెందిన టిడిపి నాయకులు గుంటమడుగు నారాయణ రాజుకు కాలికి బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ కావడంతో ప్రవేట్ ఆసుపత్రిలోఆపరేషన్
చేయించుకుని ఇంటి దగ్గరే విశ్రాంతి తీసుకుంటున్న ఆయన్ను పరామర్శించిన తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ పరామర్శించారు. అయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.
మదన్మోహన్ మాట్లాడుతూ...
నారాయణరాజు పార్టీ బలోపే తానికి 20 సంవత్సరాలుగా కృషి చేస్తున్నారని. ఆయన పేర్కొన్నారు.
పరామర్శించిన వారిలో ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్







అధికార కమిటీ సభ్యులు మండ్ల రామాంజనేయులు, బీసీ నాయకులు గంగాల శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ రమణ, ఓబుల్ రెడ్డి, వైయస్ రమణ, రామ్ మోహన్,బాభ ఫక్రుద్దీన్, పవన్ కుమార్, మూగి వెంకట రమణ దళిత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్కిరెడ్డి పల్లె ఓబులేసు, ఐటీడీపి మండల అధ్యక్షులు రౌతు శివ శంకర్, ద్వారాకనదా అన్వర్, బాబు, చలపతి, అంగడి రమణ,లు ఉన్నారు.

# వందే మాతరం 150వ వార్షికోత్సవ వేడుకలు - మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో దేశభక్తి ఉత్సాహం.





**కొయ్యూరు,జనసముద్రం న్యూస్.నవంబర్, తేది 6**

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం,మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వందే మాతరం గీతం 150వ వార్షికోత్సవం విద్యార్థినుల హృదయాల్లో నిండిన దేశభక్తితో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ డా.కె.సుధ ఆధ్వర్యంలో,హిస్టరీ విభాగం ఉపాధ్యాయురాలు జె.భువనేశ్వరి దేవి సమన్వయంతో జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా.కె.సుధ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో వందే మాతరం గీతం పోషించిన పాత్రను అది ప్రజల్లో నింపిన జాతీయ ఐక్యతా స్ఫూర్తిని వివరించారు.హిస్టరీ ఉపాధ్యాయురాలు జె.భువనేశ్వరి దేవి మాట్లాడుతూ బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన వందే మాతరం గీతం దేశభక్తి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని, అది భారత జాతికి ప్రేరణాస్వరూపమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తి గీతాలు ఆలపించారు.

# నూతన నేత్ర డిజిటల్స్ ఫ్లెక్సీ యూనిట్ ప్రారంభించిన ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి పాల్గొన్న కొమెర దుర్గారావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు





**జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 7:**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని రైల్వే స్టేషన్ రోడ్డు ఎదురుగా టిడిపి సీనియర్ నాయకులు కొమెర అనంతరాములు నూతనంగా ఏర్పాటు చేసిన నేత్ర డిజిటల్స్ ఫ్లెక్సీ యూనిట్ ను మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంఘ కార్పోరేషన్ డైరెక్టర్, మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో 23వ రోజు అన్నదానం సందర్భంగా కొవ్వూరి ప్రసాద్ రెడ్డి శ్రీమతి సీతామహాలక్ష్మీ దంపతులు చేతులమీదుగా స్వాములుకి అన్నదానం



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,నవంబర్:07**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయం లో గత 15 సంవత్సరాలుగా మాల ధరించిన స్వాములుకి ఉదయం వడి మధ్యాహ్నం భిక్ష సాయంత్రం వడి దాతలు సహకారం తో ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కమిటీ వారు ఏర్పాటు చేశారు.23వరోజు అన్నదానకార్యక్రమంలో భాగంగా కొవ్వూరి ప్రసాద్ రెడ్డి శ్రీమతి సీతామహాలక్ష్మీ దంపతులు వారి కుమారుడు వారి కుమారుడు రామాచంద్రారెడ్డి శ్రీమతి అనిషా దేవి దంపతులు వారి అల్లుడు కర్రి తరుణాకర్ రెడ్డి శ్రీమతి మాణిక్యంబా దంపతులు వారి మనవరాలు కృష్ణాప్రణిత,వారి మనవడు1.అజిత్ సౌర్య ప్రకాశ్ రెడ్డి,2.మురళి ఆదిత్యకృష్ణారెడ్డి మరియు వారి కుటుంబసభ్యులుతో స్వాములు కి అన్నదానం జరిపించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతూ ఈ రోజు అన్నదానంలో సుమారుగా 130 మంది స్వాములు పాల్గొన్నారు అని ఈ సందర్భంగా అన్నదాతలుకి ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే ఆలయం పునర్నిర్మాణంలో ఉన్నది అని భక్తులు తమ వంతు సహాయసహకారాలు అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరించాలి అని ఆయన కోరారు....

# యువకుడి దారుణ హత్య



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, బి కొత్తకోట, నవంబర్ 7:-**

బి కొత్తకోట మండలం గోళ్ళ పల్లి గ్రామం గుడిసి వారి పల్లి శివారులో శుక్రవారం తెల్లవారు జామున 25 సంవత్సరాల వయసున్న యువకుడి మృతదేహం పడి ఉండటాన్ని గ్రామస్తులుగమనించి బి కొత్తకోట పోలీసు వారికి సమాచారం అందించారు.

ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసు వారు హతుడు గుడిసి వారి పల్లి కి చెందిన లేట్ టి వెంకటశివారెడ్డి కుమారుడు టి జయప్రకాశ్ రెడ్డి గా గుర్తించారు. హత్యకు గల కారణాలు ఆస్తి తగాదాలలేక పాత కక్షలా పోలీస్ దర్యాప్తు లో తెలవలసి ఉంది.

# ఈనెల11న జరిగే ఏఐటియుసి పల్నాడు జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయండి : కాసా రాంబాబు పిలుపు






**జనసముద్రంన్యూస్, నర్సరావుపేట, నవంబర్ 7:**

ఈనెల 11వ తేదీన ఎఐటియుసి కార్యాలయంలో పల్నాడు జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశం జరుగుతుందని జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు తెలియజేశారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి రాధాకృష్ణమూర్తి ఉప ప్రధాన కార్యదర్శి రాష్ట్ర నాయకులు ఎం వెంకట సుబ్బయ్య, రాష్ట్ర నాయకులు ఎం.బాలకాశి, సీనియర్ నాయకులు ఏ. మారుతి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపైన అదే విధంగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకువ్యతిరేకంగాజరిగే ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లినందుకు, అదేవిధంగా భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించేందుకు ఈ సమావేశం జరుగనుందని అన్నారు.

ఈ సమావేశంలో సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, ఏఐటియుసి నాయకులు అంకమ్మరావు, రొడ్డ అంజిరెడ్డి, చిట్యాల శ్రీనివాసరెడ్డి, చంద్రపాల్, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య ఎన్జీరంగా 125వ జయంతి సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ కాకాని తరుణ్

**08-11-2025: జనసముద్రం న్యూస్**
**విజయవాడ ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా విజయవాడ**





ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, భారత రైతుబిడ్డ, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ పద్మ విభూషణ్ ఆచార్య ఎన్జీరంగా 125వ జయంతి కార్యక్రమం విజయవాడలోని మదర్ తెరిసా విగ్రహం సర్కిల్ వద్ద.... రోటరీ క్లబ్ వారి సహకారంతో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకాని ఆశయ సాధన సమితి అధ్యక్షులు మరియు దక్షిణ భారత ఖేలో ఇండియా సభ్యులు డాక్టర్ కాకాని తరుణ్ పాల్గొన్నారు... అనంతరం ఆచార్య ఎన్జీరంగా అభిమానులు రక్తదానం చేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు

ఈ నేపద్యంలో మాజీ మంత్రి మరియు స్వాతంత్ర సమరయోధులు కాకాని వెంకటరత్నం మరియు ఆచార్య ఎన్జీరంగా కు ఉన్న అనుబంధాన్ని కాకాని తరుణ్ మీడియా సమావేశంలో గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డి సాంబశివ చౌదరి. ఆటోనగర్ నందు ప్రముఖ పేరుగాంచిన ఇండియన్ పెట్రోల్ బంక్ అధినేత మలినేని నారాయణ ప్రసాద్...... ఎన్జీరంగా ట్రస్ట్ చైర్మన్ గోగినేనిధనశేఖర్.మరియుసెక్రెటరీగద్దె చంద్రశేఖర్.. రైతు నాయకులు నందిగామ వాస్తవ్యులు తుమ్మల నాగేశ్వరావు..

మరియు గుణదల మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ఎన్ పవన్ కుమార్.... ఉపాధ్యక్షులు గారపాటి తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు అనంతరం ఆచార్య ఎన్జీరంగాకు ఘన నివాళులర్పించారు



# రాయచోటిలో రేపు శ్రీకృష్ణ జనరల్ సంగీత శిక్షణాలయం ప్రారంభం: వ్యవస్థాపకులు ఎం సురేష్ బాబు

**రాయచోటి: జనసముద్రం న్యూస్ నవంబర్ 7**

అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం లోని రాయచోటి- చిత్తూర్ రోడ్డు లోని రాజధాని హోటల్ ఎదురుగా మహేంద్ర ట్రాక్టర్స్ షోరూం పక్కన రేపు అనగా 8 శనివారం ఉదయం 8:30 శ్రీకృష్ణ సంగీత శిక్షణాలయం ప్రముఖులచే ప్రారంభించబడును. సంగీతం పట్ల ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులకు, కళాకారులకు హార్మోనియం, కీబోర్డ్, తబలా, డోలక్, డప్పు రిధంపాడ్, వయోలిన్, ఫ్లూట్, మరియు గాత్ర సంగీతం మొదలైనవి అనుభవజ్ఞులైన సంగీత విద్వాంసులచే నేర్పబడును.కావున జిల్లా లోని కళాకారులు,నాయకులు, ప్రజలు కళాపోషకులు ఈకార్యక్రమంలోపాల్గొనిజయప్రదంచేయవలసిందిగా ,వ్యవస్థాపకులు.ఎం. సురేష్ బాబు., సంగీతం మాస్టర్ Ph:9652095734ప్రభుత్వ యూత్ ఫెస్టివల్రాష్ట్రస్థాయిప్రధమవిజేత.కోరుతున్నామన్నారు

# నిరుపేదరాలు షకీలమ్మకు, అపన్న హస్తం అందించిన.. "భోళా శంకర్ సేవా సమితి"

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జిన్ న్యూస్**
**నవంబర్ 7 జనసముద్రం న్యూస్**



అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రైల్వే కోడూరు పట్టణం పగడాల పల్లి లో నివాసముంటున్న నిరుపేద వృద్ధురాలు షకీలమ్మకు శుక్రవారం భోళా శంకర్ సేవా సమితి అధ్యక్షులు మండల నాగేంద్ర ఆధ్వర్యంలో కీర్తిశేషులు దాసరి సోమయ్య వర్ధంతి పురస్కరించుకొని వారి కుమారులు సునీల్ కుమార్, మణికంఠ మరియు అల్లుడు మాదా నవీన్ కుమార్ దాతృత్వంతో నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. మొదటగా పగడాలపల్లిలోని రామాలయంలో పూజలు నిర్వహించి అనంతరం నిరుపేదరాలైన షకీలమ్మకు బియ్యం మరియు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. తన కష్టాలను గుర్తించి చేయూతనందించిన భోళా శంకర్ సేవాసమితి వారికి మరియు నిత్యవసర సరుకులు పంపిణీ చేసి దాతృత్వం చాటుకున్న దాసరి సునీల్ కుమార్ , మణికంఠ లకు ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ సందర్భంగా మండల నాగేంద్ర మాట్లాడుతూ మన సేవా సమితి ప్రారంభించిన నాటి నుండి ఈరోజు వరకు నిత్యం శివ పరమాత్మ ని దయవల్ల నిరుపేద కుటుంబీకులకు సహాయ సహకారాలు అందిస్తున్న దాతలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ అలాగే శుక్రవారం షకీలమ్మకు మన భోళా శంకర్ సేవా సమితి ఆధ్వర్యంలో కీర్తిశేషులుదాసరిసోమయ్య వర్ధంతి పురస్కరించుకొని ఆయన కుమారులు సునీల్, మణికంఠ అల్లుడు మాద నవీన్ కుమార్ ఆ నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ పరమాత్ముని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని ఆయన అన్నారు. త్వరలోనే మన సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టిన అయ్యప్ప స్వామి భక్తులకు భిక్షా కార్యక్రమం ఏర్పాటు చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో భోళా శంకర్ సేవా సమితి సభ్యులు చెన్నం శెట్టి రమేష్, రాజేశ్వరమ్మ, వాసా బాబు, బూమ్పల్లి నాగరాజు, మల్లెం మణి, చింతకాయలనరసింహులు,మహంకాళిసుబ్రహ్మణ్యం, పెనుగొండసుబ్బరాయుడు,కొర్లకుంటశంకరయ్య, నార్జాలకుమార్ పాల్గొన్నారు.

# పోలీసులు పై ప్రజలకు నమ్మకం కలిగేలా విధులు నిర్వర్తించండి... మత్తు పదార్థాలపై కఠిన చర్యలు తీసుకోవాలి.... జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి..





**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్**
**నవంబర్ 7 జనసముద్రం న్యూస్**

అన్నమయ్య జిల్లా, రాయచోటి సూపర్ డెంట్ అఫ్ పోలీస్ కార్యాలయం లో నేడు శుక్రవారం జిల్లా ఏస్పీ ధీరాజ్ కునుబిల్లి ఐపీస్, అన్నమయ్య జిల్లా లో ఉన్న పోలీస్అధికారులకు"క్రైమ్ " నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.

జిల్లా ఏస్పీ పోలీస్ అధికారులతొ మాట్లాడుతు.. పోలీసు అంటే భయం కాదు, నమ్మకం కలిగేలా సిబ్బంది పనిచేయాలని, విధుల నిర్వహణలో ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని, పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, పోలీసు శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంచేలా ప్రతి అధికారి పనిచేయాలని,గ్రామాలు, పట్టణాల్లోని కాలనీలను తరచుగా సందర్శించాలని, ప్రజలతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు.

తప్పిపోయిన వారి కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించి, టెక్నాలజీ సాయంతో త్వరగా ఆచూకీ కనుగొని కుటుంబ సభ్యుల చెంతకు చేర్చాలని ఆలాగే నేర నియంత్రణలో కఠినత్వం చూపాలని, గంజాయి రవాణా, విక్రయాలపై దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని, నిషేధిత మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజలను చైతన్యవంతం చేయాలని, క్రికెట్ బెట్టింగ్‌లు, కోడి పందాలు, జూదం ఇతర చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జిల్లాలో ఎక్కడా జరగకుండా కఠినంగా వ్యవహరించాలన్నారు.

అలవాటు పడిన నేరస్తులకు షీట్లు తెరవాలని, జైలు నుండి విడుదలైన పాత నేరస్థులపై, గతంలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన వారి కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని, రాత్రి బీట్లను పటిష్టం చేసి, పాత నేరస్థులను తనిఖీ చేయాలని, పెండింగ్ కేసులను, ముఖ్యంగా మర్డర్ కేసులను త్వరిత గతిన పరిష్కరించాలని, నేర పరిశోధనలో ఆధునిక టెక్నాలజీని, శాస్త్రీయ పద్ధతులను ఉపయోగించాలని,పోక్సో కేసుల్లో ఛార్జి షీట్ త్వరగా దాఖలు చేసి, ముద్దాయిలకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని, వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాలపై నిరంతరం నిఘా ఉంచాలని, జిల్లాలోని ముఖ్యమైన ప్రాంతాలలో సీసీ కెమెరాలను ఏర్పాటుచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు ఎస్పీ (పరిపాలన) యం.వెంకటాద్రి, రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే ఐపీఎస్, మదనపల్లి డిఎస్పి యస్. మహేంద్ర,రాయచోటిడిఎస్పీయం.ఆర్.కృష్ణమోహన్, జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# మాచర్ల అర్బన్ పోలీస్ స్టేషన్ సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి .

**జన సముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి ,నవంబర్ 7.**

మాచర్ల పట్టణ అర్బన్ పోలీస్ స్టేషన్ వర్షాల సమయంలో కారుతుండడం, పోలీస్ సిబ్బందికి నివాస క్వార్టర్స్ లేకపోవడం వంటి సమస్యలను అర్బన్ సీఐ వెంకటరమణ స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.

దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి , అర్బన్ పోలీస్ స్టేషన్‌ను సీఐ వెంకటరమణ, ఎస్సై అనంతకృష్ణతో కలిసి స్వయంగా సందర్శించారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి, సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ,

మాచర్ల అర్బన్ పోలీస్ స్టేషన్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాను. సిబ్బంది సౌకర్యాల కోసం త్వరలోనే చర్యలు తీసుకునేలా కృషి చేస్తాను," అని హామీ ఇచ్చారు.



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శనివారం,నవంబర్, 08.2025

## నవంబర్ 10న కారంపూడి తహసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వనున్న వరికెపూడిసెల జలసాధన సమితి సభ్యులు, వివిధ పార్టీల నాయకులు

**జనసముద్రంన్యూస్ , వెల్దుర్తి మండలం , నవంబర్ 7 :**

పల్నాడు ప్రజల జీవనాడి అయిన వరికపుడిసెల ప్రాజెక్టు పనులు ప్రభుత్వం వెంటనే ప్రారంభించవలసిందిగా కోరుతూ నవంబర్ 10వ తేదీన ఉదయం 10గం.లకు కారంపూడి తహసిల్దార్ కి వరికపూడిశెల జలసాధన సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వనున్నారు. కావున 10వ తేదీన అందరూ కలిసి తప్పకుండా

ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని జలసాధన సమితి సభ్యులు కోరుతున్నారు.




## మీ నేస్తం సంస్థ ఆధ్వర్యంలో రక్తదానం




**రాయచోటి.జనసముద్రం న్యూస్ నవంబర్ 7**

అన్నమయ్య జిల్లా రాయచోటి కృష్ణ హాస్పిటల్ లో గడికోట కు చెందిన తేజస్విని (20) స్త్రీ చేరారు అకస్మాత్తుగా రక్తం అవసరమని డాక్టర్లు సూచించడంతో వెంటనే రాయచోటి మీ నేస్తం సేవా సంస్థ వ్యవస్థాపకుడు భూపతి యాదవ్ ను ఆమె బంధువులు సంప్రదించడంతో భరత్ కుమార్ రెడ్డి O+ ను పిలిపించి రక్తం అందజేశారు దీంతో ఆమెకు ప్రాణాపాయం తప్పినట్లు వ్యవస్థాపకుడు భూపతి యాదవ్ తెలిపారు తాము రక్తం అవసరమైన వారికి అన్నివేళలా ముందుండి తమ సంస్థ ద్వారా వీలైనంతవరకు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు రక్తదానం ప్రాణదానం తో సమానం అని యువకులు రక్తదానం చేయడం వల్ల ఇతరులకు ప్రాణదానం చేసినట్లు అవుతుందని

ఈ విషయం గమనించి యువకులు రక్తదానం చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో మాయన మహమ్మద్ అలీ ఖాన్ దీపా బ్లడ్ బ్యాంక్ సిబ్బంది సులోచన,వెంకట్ లు పాల్గొన్నారు.

## సీఐటీయూ అఖిల భారత సభలను జయప్రదం చేయండి

**జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,నవంబర్8**




పారిశుద్ధ్యం కార్మికులు 69 వ వార్డు అక్కిరెడ్డిపాలెం మస్తర్ పాయింట్ వద్ద జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిఐటియు సమావేశం జరిగింది.

గౌరవ అధ్యక్షులు పి. వెంకట్ రెడ్డి, ఏ. నూకేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ,

పోరాటాలు ఫలితంగా ప్రతి కార్మికుడుకు రెండు జతలు షర్టులు, ఫ్రంట్లు, మూడు టవర్స్, మరియు కార్మికురాలకు మూడు చీరలు, మూడు బ్లౌజులు, మూడు టవల్స్ పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. సిఐటియు 18 వ అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాలన్నారు. 2024 – 25 సంవత్సరము సంబంధించి పబ్లిక్ హెల్త్ కార్మికులకు సేఫ్టీ పరికరాలు, సబ్బులు, కొబ్బరి నూనె డబ్బాలు ఇమ్మని కమిషనర్ కు విజ్ఞప్తి చేశామన్నారు. పంచాయతీ కార్మికుల పిఎఫ్ 13 నెలల అమౌంట్ జివిఎంసి వద్ద ఉన్నది కార్మికుల ఎకౌంట్లో పడేటట్లు యూనియన్ గా కృషి చేస్తున్నామన్నారు. గాజువాక జోన్ బాధ్యులు గొలగాని అప్పారావు కార్యదర్శి ఎం. రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ జోసెఫ్ కళాశాలలో మార్మోగిన "వందేమాతరం" గీతం ఘనంగా జరిగిన 150 ఏళ్ల వేడుకలు



**జనసముద్రం న్యూస్, జ్ఞానపురం, విశాఖపట్నం,నవంబర్ 8**

విశాఖపట్నం లోని స్థానిక సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ గీతం "వందేమాతరం" 150 సంవత్సరాల వేడుకలు దేశభక్తితో ఉత్సాహంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన "వందేమాతరం" గీతం చరిత్రాత్మక ప్రాముఖ్యతను ప్రోగ్రాం అధికారి డాక్టర్ కె. మాణిక్య కుమారి వివరించగా, విద్యార్థినులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు ఎన్ సి సి క్యాడెట్లు ఏకకంఠంగా గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణమంతా దేశభక్తి నినాదాలతో మార్మోగింది. ప్రిన్సిపాల్ డా. సిస్టర్ షైజి విద్యార్థినులను అభినందిస్తూ మాట్లాడుతూ, "వందేమాతరం కేవలం ఒక పాట కాదు, ఇది భారతదేశ ఐక్యత, ధైర్యం, మరియు మాతృదేశం పట్ల ఉన్న భక్తి భావానికి ప్రతీక" అని పేర్కొన్నారు. ఆమె యువతను దేశ సేవా భావం, ఐక్యత మరియు సామరస్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు మరియు అధ్యాపకులు పాల్గొని, దేశ జాతీయ చిహ్నాలను గౌరవించడం ద్వారా దేశ సమైక్యతను పెంపొందించవచ్చని పేర్కొన్నారు. "వందేమాతరం" గీత స్వరాలు కళాశాల ప్రాంగణంలో మార్మోగుతూ దేశభక్తి భావాన్ని నింపాయి.

## గల్లా రమణ గృహ ప్రవేశానికి హాజరైన టిడిపి నాయకుడు పోలి రెడ్డి సుబ్బారెడ్డి





**అక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 7**

లక్కిరెడ్డి పల్లె మండలం కస్తూరాజుగారి పల్లె పంచాయతీ కి చెందిన గల్లా రమణ ఆహ్వానం మేరకు నూతన గృహ ప్రవేశానికి హాజరై శుభాకాంక్షలు తెలియచేసిన టిడిపి నాయకుడు మాజీ డిసిసి బ్యాంక్ డైరెక్టర్ పోలి రెడ్డి సుబ్బారెడ్డి

గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో హాస్పిటల్ చైర్మన్ వెంకట్రామరాజు,మాజీ ఎంపిటిసి రాజేంద్ర రెడ్డి,దేవేంద్రనాద్ రెడ్డి,బాబు స్టూడియో విజయ భాస్కర్,గురుమూర్తి ,మాజీ డీలర్లు వెంకటేష్ రామయ్య,గోర,ముక్తార్ అహ్మద్, ధర్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ వారి సేవ లో సినీ నటుడు బాలాజీ.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా నవంబర్ 7 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని సినీ నటుడు బాలాజీ తో పాటు శ్రీమన్ చిన్న వెంకన్న బాబు శుక్రవారం ఉదయం సందర్శించారు. స్వామి అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ముఖా మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు ,స్వామివారి మెమొంటో,ప్రసాదాలను, శేష వస్త్రాన్ని సమర్పించారు.




## 18 నెలల కూటమి పరిపాలనలో ఒక్క నూతన పెన్షన్ నూతన ఇల్లు ఇవ్వలేదు

- ప్రభుత్వ మెడికల్ కళాశాలలను నిర్వీరం చేయడానికి కూటమి కుట్ర
- వైయస్సార్ సి పి ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి

**రాయచోటి జనసముద్రం న్యూస్ నవంబర్ 7**

సమిష్టికృషితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందామని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాయచోటి మున్సిపల్ పరిధిలోని 29,30,31 వార్డుల ప్రజలు, వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులతో రచ్చ బండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు

ప్రజల ఆరోగ్యాన్ని వ్యాపారంగా మార్చే ప్రయత్నం ఓ దుర్మార్గ విధానమన్నారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి విజన్లో భాగంగా స్థాపించబడిన 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, అనేక పేద కుటుంబాలకు ఆశగా మారాయన్నారు. అలాంటి సంస్థలను ప్రైవేటు వర్గాలకు అప్పగించాలన్న ప్రభుత్వం దురాలోచన చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వ తీరును ప్రశ్నించేందుకు, ప్రజల నిబద్ధతను నిరూపించేందుకు, కోటి మంది సంతకాల రూపంలో అభిప్రాయాన్ని గవర్నర్కు అందజేస్తా మన్నారు. ప్రజలే నిజమైన తీర్పరిగా నిలవాలన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ ఉద్యమానికి కర్తవ్యంగా వ్యవహరిస్తోందని చెప్పారు. తన పదవీ కాలంలో ఒక్క మెడికల్ కళాశాల కూడా తీసుకురాలేని చంద్రబాబు నాయుడు, ఇప్పుడు జగనన్న వేసిన బాటను అడ్డుకుంటున్నారన్నారు. ఐదు సంవత్సరాల పాలనలో రెండు సంవత్సరాలు కోవిడ్ వైరస్తో పోరాడుతూ మిగిలిన మూడేళ్లలో 17 కళాశాలలు తెచ్చిన ఘనత జగన్కే చెందుతుందన్నారు. ఇది చరిత్రలో నిలిచిపోయే గొప్ప విజయం అని పేర్కొన్నారు

పార్టీ కార్యకర్తల పట్ల ఎల్లవేళలా భరోసా ఇచ్చిన శ్రీకాంత్ రెడ్డి, కార్యకర్తల సమస్యల విషయంలో రాజీకి అవకాశమే లేదన్నారు. ఎక్కడైనా అన్యాయం జరిగితే, పార్టీ పూర్తిగా వారి వెనుక నిలుస్తుందని



స్పష్టం చేశారు.

పార్టీ కమిటీల బలోపేతానికి దిశానిర్దేశం చేస్తూ, అన్ని సామాజిక వర్గాల కమిటీలను బలోపేతం చేయాలని, త్వరలోనే వారికి గుర్తింపు కార్డులు అందిస్తామని చెప్పారు.

కూటమి ప్రభుత్వ పాలనలో స్పౌజ్ పెన్షన్లు మినహా ఒక్క కొత్త పెన్షన్ ఇవ్వలేదన్నారు. వికలాంగుల పెన్షన్లలోకూడాసదరం పేరుతో కోతలు వేస్తుండడం అన్యాయ మన్నారు.ఒక్క నూతన పక్కా గృహం కూడా మంజూరు కాలేదన్నారు.జగన్ హయాంలో నియోజక వర్గ వ్యాప్తంగా 20 వేల పక్కా గృహాలు మంజూరు చేయించి,95 జగనన్న కాలనీలును నిర్మింపచేసామని ఆయన గుర్తు చేశారు. పట్టణ పేదలకోసం నారాయణరెడ్డి పల్లె వద్ద 6వేల కు పైగా పక్కా గృహాలు మంజూరు చేసి, ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దామన్నారు

ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని బీమా కంపెనీలకు అప్పగిస్తుండడం వల్ల పేదలకు ప్రేమ, సేవాభావంతో కూడిన వైద్యం అందదన్నారు. బీమా కంపెనీలు వారి స్వలాభాల కోసం పాటుపడతారే తప్ప రోగుల గురించి పట్టించుకోక పోవచ్చునని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రూ.2700 కోట్ల బకాయిలు చెల్లించకపోవడంతో ఇటీవలనెట్వర్క్ఆసుపత్రులుసేవలునిలిపివేయడంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులును ఎదుర్కొన్నారని ఆయన గుర్తు చేశారు.

ఎన్నికల ముందు మాయమాటలతో ప్రజలను కూటమిపార్టీలు మభ్యపెట్టారన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక, వాగ్దానాలు విస్మరించార



న్నారు. జగన్ హయాంలో ప్రజల జీవితాలను తాకినసంక్షేమపథకాలనుఅమలుచేయడంలేదన్నారు.

పార్టీని కుటుంబంగా భావించి ముందుకు తీసుకెళ్లే కార్యకర్తలతో పేరుపేరునా మాట్లాడిన శ్రీకాంత్ రెడ్డి, వారిలోనిబద్ధత,విశ్వాసం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక కుటుంబం.కార్యకర్తలు, నాయకుల కష్ట నష్టాలలో తోడుగా వుంటానన్నారు. కలసికట్టుగా పార్టీని మరింత బలోపేతంచేసుకుందామన్నారు. పేదల కోసం, ప్రజల కోసం, న్యాయం కోసం ఈ ఉద్యమం కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, పట్టణ అధ్యక్షుడు నవాజ్, వైఎస్ఆర్ సీపీ మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలిమి హారూన్ బాష,మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్,జిన్నా షరీఫ్, మున్సిపల్ విభాగపు రాష్ట్ర కార్యదర్శి రియాజుర్ రెహమాన్, సీనియర్ నాయకులు అఫ్రఫ్ అలీ ఖాన్, జాకీర్, కౌన్సిలర్లు సాధక్ అలీ, కొలిమి ఛాన్ బాష,గౌస్ ఖాన్, ఆల్తాఫ్, అన్నా సలీం, సుగవాసి శ్యామ్,మేధావుల ఫోరమ్ నియోజక వర్గ అధ్యక్షుడు జానం రవీంద్ర యాదవ్, జిఎండి ఇర్షాద్, జిఎండి ఇమ్రాన్,వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి బేపారి అసద్, మాజీ కౌన్సిలర్ ఆనంద రెడ్డి, జబీవుల్లా, జిలాన్ నాయకులు ఖలీల్, రైతుమిత్ర ఖాదర్ బాష, ఫైరోజ్, ఖలీల్, షా నవాజ్,రాజు, వెంకటాద్రి, సురేష్, ముఫాజ్, సరఫరాజ్,సమీర్,మహమ్మద్తదితరులు పాల్గొన్నారు

## జిలుగుమిల్లి మండల యాదవ సంఘం అధ్యక్షులుగా మేకల్ శ్రీనివాసరావు తాటి యాకులగూడెం యాదవ సంఘం అధ్యక్షులుగా మామిళ్ళ బలరాం



**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి**
**మేకల మంగరాజు:జీలుగుమిల్లి నవంబర్ 7 :**

పోలవరం నియోజకవర్గంలోని యాదవులంతా ఐక్యంగా ఉండి రాజ్యాధికారం కోసం కృషి చేయాలని పోలవరం నియోజకవర్గం యాదవ సంఘం అధ్యక్షులు నాలి శ్రీను సూచించారు. శుక్రవారం తాటి యాకులగూడెం గ్రామంలో రామాలయం వద్ద యాదవ సంఘం సమావేశం



నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నాలి శ్రీను పాల్గొన్నారు. సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలోని మండల, గ్రామ కమిటీలను త్వరలోనే వేస్తామని అన్నారు.

యాదవ వనభోజనాలు దెందులూరు మండలం గోపన్న పాలెంలో 16వ తేదీన నిర్వహించబడునని దానికి కుటుంబ సమేతంగా హాజరు కావాలని సూచించారు.

జీలుగుమిల్లిమండలయాదవసంఘం నియమించారు. మండల యాదవ సంఘం అధ్యక్షులుగా మేకల శ్రీను, ఉపాధ్యక్షులుగా పేరం జగన్, ప్రధాన కార్యదర్శిగా ములకాల సుబ్బారావు, కార్యదర్శిగా ధారబోయిన మురళి, ట్రెజరర్ గా మెదుకు మల్లీ అయ్యప్ప నియమించారు.

తాటి యాకుల గూడెం పంచాయితీ యాదవ సంఘం అధ్యక్షులుగా మామిళ్ళ బలరాం, మరో నలుగురు సభ్యులను నియమించారు .

ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం ఉపాధ్యక్షులు ముద్రగడ చిన్నారావ్, నియోజకవర్గ సభ్యులు రాయి సుబ్బారావు, కూరాకుల రవీంద్ర, తోట బాలు, యాదవ సంఘం నాయకులు గుడ్ల రాంబాబు,మేకలమంగరాజు,కూరాకులవెంకటేశ్వర రావు, తదితర యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రైతు సేవ కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు.





**జనసముద్రం న్యూస్,నవంబర్ 7**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల ప్రతినిధి.**

గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు శుక్రవారం ద్వారకా తిరుమల మండలంలోని 4 నాగులపల్లి, నారాయణపురం, పి కన్నాపురం , జి కొత్తపల్లి రైతు సేవా కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ద్వారకాతిరుమల వ్యవసాయ అధికారి చెన్నకేశవులు మరియు తహసిల్దార్ సుబ్బారావు తెలిపారు.

ఇప్పటికే ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన మేర గోన సంచులు సిద్ధంగా ఉన్నాయని ధాన్యం ఎవరైతే రైతులు ఈ రైతు సేవా కేంద్రాల వద్ద విక్రయిస్తారు. వారికి ఒక రోజులోనే ప్రభుత్వం డబ్బులు చెల్లించటం జరుగుతుందని వారు తెలిపారు ఈ అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని ఎప్పుడు ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా మండల వ్యవసాయ అధికారి చెన్నకేశవని గాని స్థానిక వ్యవసాయ సహాయకులు గాని రెవిన్యూ సిబ్బందికి సంప్రదించాలని తెలిపారు.

ద్వారకాతిరుమల మండల పరిషత్ కార్యాలయం నందు గ్రామాల వ్యవసాయ సహాయకులకు మరియు ధాన్యం కొనుగోలు కేంద్ర సిబ్బందికి ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ప్రభుత్వం 1 క్వింటాల్ కీ సాధారణ రకం 2369/– రూపాయలుగాను,

గ్రేడ్ ఏ రకం ధాన్యానికి 2389/–

గడిచిన సంవత్సరం కంటే ఈ సంవత్సరం 69 పెరిగిందని తెలిపారు .

ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహసిల్దార్ నాగరాజు , మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఏపూరి వనిల, మండల ఆర్ ఐ ,మండలంలోని వ్యవసాయ ఉద్యానవన సహాయకులు ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బంది ,రెవిన్యూ సిబ్బంది తదితరులున్నారు.

## జనసేన నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డ మనుగు రవికుమార్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బీసీ నాయకులు రాయి సుబ్బారావు మేకల మంగరాజు

**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి**
**జిలుగుమిల్లి న్యూస్ నవంబర్ 7**

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల ఎక్స్ జెడ్పిటిసి వర్యులు గడ్డమానుగు రవికుమార్ కి ఎన్నో మంచి కార్యక్రమాలలో పాల్గొన్నటువంటి వ్యక్తి జిలుగుమిల్లి మండల గ్రామ అభివృద్ధికి పంచాయతీ అభివృద్ధికి పాటుపడినటువంటి వ్యక్తి అయినటువంటి జిలుగుమిల్లి మండల ఏజెన్సీ టైగర్ అనే పిలవడి ఆరాధ దైవంగా ఉండేటువంటి రవికుమార్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపిన జనసేన



నాయకులు మేకల మంగరాజు రాయి సుబ్బారావు



# భారతీయులను ఏకతాటిపై తెచ్చిన గీతానికి 150 సంవత్సరాలు

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,నవంబర్ 7.**

వందేమాతరం జాతీయ గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మాచర్ల అర్బన్ సీఐ వెంకటరమణ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం జరిగింది. మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు అర్పించి, అనంతరం వందేమాతరం గీతాన్ని సమూహంగా ఆలపించారు.

**ఈ సందర్భంగా అర్బన్ సీఐ వెంకటరమణ మాట్లాడుతూ,**

బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా దేశాన్ని ఏకతాటిపైకి తెచ్చిన మహోజ్వల మంత్రం వందేమాతరం. ఈ గీతం ఇచ్చిన ప్రేరణతో ప్రతి పౌరుడూ ఓ ఉద్యమ కణికగా మారారు. ఉరికొయ్యలు కళ్లముందు కనిపించినా 'వందేమాతరం' గీతాన్ని విడవని అమరులు అనేకమంది ఉన్నారు. పండితుల నుంచి పామరుల వరకు ఇది ఒక విప్లవ సాహిత్యం,అని అన్నారు.



స్వాతంత్ర్య కాంక్షను రగిలించిన ఈ జాతీయ గీతానికి నేటితో 150 ఏళ్లు పూర్తవుతున్నాయి. బంకిమ్ చంద్ర ఛటర్జీ 1875 నవంబర్ 7న వందేమాతరం రచించారు, అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ ఎస్సై అనంతకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు బజారు గన్నవరం నందు వందేమాతరం గీతాలాపన





**గన్నవరం, నవంబర్ 07 ( జన సముద్రం ప్రతినిధి సురేష్**

కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గరం, 150 సంవత్సరాల కార్యక్రమం రైతులు మరియు డ్వాక్రా మహిళల ఆధ్వర్యంలో నిర్వహించారు అందరూ పూర్తి వందేమాతర గీతాన్ని జాతీయ జెండాల చేత భూని, ఆలపించారు ఎస్టేట్ ఆఫీసర్ మాట్లాడుతూ జాతీయ గేయం వందేమాతరం అని ఈ గేయాన్ని బెంగాల్ రచయిత బంకించంద్ర చటర్జీ 1875 నవంబర్ 7న మొదట సంస్కృతం మరియు బంగ్లా భాషలో రచించారు ఇది 1882లో పబ్లిష్ చేయబడిన ఆయన రాసిన ఆనంద నవలలో భాగమని, వందేమాతరం అంటే ఓ తల్లి నీకు నమస్కారాలు అని అర్థం, మాతృ భూమిని పూజించే భావనను స్ఫూర్తిని తెలియచేస్తుంది అని తెలిపారు భారత స్వతంత్ర పోరాటంలో ఈ గీత రణ నినాదం గా మారి, ప్రజలలో దేశభక్తిని, జాతీయ భావాన్ని పెంపొందించి లక్షలాది భారతీయులు స్వతంత్ర ఉద్యమంలో పాల్గొనేటట్లు చేసింది. గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ ఈ గీతానికి సంగీతం సమకూర్చి 1896 కలకత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో మొదటిగా ఆలపించారు 1950 జనవరి 24న భారత రాజ్యాంగ సభ ఈ గీత లోని మొదటి రెండు పద్యాలను అధికారిక జాతీయ గేయంగా స్వీకరించింది మన దేశంలో వివిధ భాషలు సంస్కృతులు ప్రజలందరినీ ఐక్యం చేసే జాతీయ ఐక్యతక చేయను జనగణమన జాతీయ గీతంతో సమానమైన హోదాన్ని వందేమాతరంకు లభించిందని మహనీయులు అడుగుజాడల్లో నడవాలని సూచించారు ఈ కార్యక్రమంలో రైతు బజారు స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు గోళ్ళ. వైభవ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక అన్నదానం తల్లి రమాదేవి రెడ్డి ,తండ్రి అమర్ నాథ్ రెడ్డి ,అక్క. మధుర

**ఓబులవారిపల్లి, జన సముద్రం న్యూస్ నవంబర్ 08**

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ముక్కావారి పల్లె వాస్తవ్యులు గోళ్ళ. అమర్ నాథ్ రెడ్డి, గోళ్ళ. రమాదేవి రెడ్డి ,ఎన్.ఆర్.ఐ దంపతులు వారి ముద్దుల కుమారుడు గోళ్ళ. వైభవ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గోళ్ళ. వైభవరెడ్డి సోదరి/ అక్క గోళ్ళ .మధుర అభిప్రాయం తో తల్లిదండ్రులు రమాదేవి అమర్ నాథ్ రెడ్డి దంపతులు ముక్కా వారి పల్లె తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం సమీపంలోని జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం వారి ఆధ్వర్యంలో పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ప్రత్యేకమైన అద్భుత అన్నదాన కార్యక్రమం జరిపిస్తున్నట్లు నేడు 08/11/2025 మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రత్యేక అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమ బృందం వర్కింగ్ మేనేజర్ రఘురామయ్య, వంట ఏజెన్సీ ఆర్గనైజర్ ముంతాజ్ బీబీ చాన్ ఒక ప్రత్యేక ప్రకటనలో తెలిపారు.

# చేసిన అభివృద్ధిని చూపడానికి దమ్ము ఎందుకు ఎక్కడ సమావేశం పెట్టినా చర్చకు నేను సిద్ధం

- **ఉద్యోగాలు సృష్టించే విధంగా ప్రవర్తించడం సరికాదు**
- **మంత్రి రాంప్రసాద్ రెడ్డి విమర్శలకు గడికోట శ్రీకాంత్ రెడ్డి కౌంటర్**

**రాయచోటి. జనసముద్రం న్యూస్ నవంబర్ 7**

వైయస్ జగన్ హయాంలో రాయచోటి ప్రాంతంలో జరిగిన అభివృద్ధి అందరికీ తెలిసిందే.

చారిత్రాత్మకంగా అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటిని ఏర్పాటు చేసుకోగలిగాము. అటువంటిదికొంతమంది వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టే విధానాల అవలంబిస్తూ ఉద్వేగాలు సృష్టించే విధంగా మాట్లాడడం సరికాదు అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన రాయచోటిలో విలేకరులతో మాట్లాడుతూ రెండు రోజుల క్రితం రాయచోటి అభివృద్ధిపై, వైఎస్ఆర్సిపి నాయకులపై మంత్రి రాంప్రసాద్ రెడ్డి చేసిన విమర్శలకు ఆయన స్పందించారు. వైయస్ జగన్ హయాంలో రాయచోటి నియోజకవర్గం లో జరిగిన అభివృద్ధిని చూపించుకోవడానికి దమ్ము, ధైర్యం అవసరం లేదన్నారు. అధికారంలో ఉన్న మీరు అన్ని



శాఖల అధికారులు కూడా పిలిపించుకొని సమావేశం ఏర్పాటు చేస్తే జరిగిన అభివృద్ధిని నోటి మాటలతో చెప్పేందుకు నేనొక్కడినే చర్చకు వచ్చేందుకు సిద్ధమని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని చెప్పుకునేందుకు చూపించేందుకు నేను సిద్ధమని,

తెలిపారు. దేవుడు దయతో పెద్ద పదవిని అలంకరించారని ఇటువంటి సమయంలో ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలి కానీ ఉద్వేగాలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం సరికాదని మంత్రి రాంప్రసాద్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. ఈ ప్రాంతం గురించి చులకనగా మాట్లాడిన ఆదోని ఎమ్మెల్యేను అసెంబ్లీలోమీరుఎందుకునిలదీయలేదనిప్రశ్నించారు. దీంతోపాటు ఇంట్లో పడుకున్నా జరిగే పనులు జరుగుతాయన్నడం ఎంతవరకు సమంజసమో వారికే తెలియాలి అన్నారు.

కనిపిస్తున్న అభివృద్ధిపై విమర్శలు కాకుండా ప్రస్తుతం అన్నమయ్య జిల్లా విభజన జరుగుతుందని వస్తున్న వార్తల గురించి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత వాసిగా రాయచోటి జిల్లా కేంద్రంగా చేయడానికి తాను ఎంతో కృషి చేశాను అన్నారు. ఇప్పుడు జిల్లాను విభజించేందుకు కూటమి ప్రభుత్వం పూనుకుంటుందని ఈ ప్రాంతం నుంచి పదవిలో ఉన్నవారు జిల్లా విభజన జరగకుండా, జిల్లా కేంద్రం రాయచోటి నుంచి తరలించకుండా క్యాబినెట్లో చర్చించాలని మంత్రికి హితవు పలికారు. అన్నమయ్య జిల్లా నుంచి మదనపల్లెను వేరు చేస్తే అన్నమయ్య జిల్లాకు భవిష్యత్తు ఉండదని శ్రీకాంత్ రెడ్డి అన్నారు.

# యదువంశ ప్రతిష్ట కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**జనసముద్రం న్యూస్,గోపాలపట్నం, విశాఖపట్నం,నవంబర్8**

పశ్చిమనియోజకవర్గయాదవసోదరసోదరీమణులంద రు 09/11/2025 అనగా ఆదివారం ఉదయం 9గంటలకు పవనపుత్ర నగర్(శ్రీహరిపురం) శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయము నందు యాదవవంశం పునః ప్రారంభించుటకు, భవిష్యత్తు కార్యక్రమం చర్చించుటకు, యాదవ వంశం అభివృద్ధి యాదవ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు అందరూ హాజరు కావలనీ అలాగ సంఘ ప్రతిష్ఠకుకావల్సిన అమూల్యమైన సలహాలు ఇవ్వాలని తాము కోరుకుంటున్నట్లు పశ్చిమ నియోజకవర్గ యాదవ నాయకులు టీడీపీ నాయకు పులిచెరల ఫణి కుమార్ యాదవ్ తెలియజేశారు,

కావున సభ్యులు యాదవ్ సామాజిక వర్గ ప్రజలు తప్పని సరిగా హాజరు కావాలనీ

కోరుకుంటున్నట్లు తెలియజేశారు,,

ఈ కార్యక్రమన్నీ సంఘ ఐక్యత కొరకు ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు,,




# శాశ్వత పరిష్కారం చూపిన శాసనసభ్యులు మద్దిపాటి. డ్రైనేజీ సమస్యకు పరిష్కారం .

**జనసముద్రం న్యూస్ ,నవంబర్ 7**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల ప్రతినిధి.**



ద్వారకాతిరుమల మండలంలోని రాళ్లకుంట గ్రామ పంచాయతీ సత్తెన్న గూడెం ఎస్సి కాలనీలో సుమారు 15 సంవత్సరాలుగా పరిష్కారం గాని డ్రైనేజీ సమస్యను తీర్చిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ఎస్సీ కాలనీ ప్రధాన రహదారి కి డ్రైనేజ్ సౌకర్యం లేక మురుగు నీరు రోడ్డు మీద పారుతూ ఆ మురుగునీరు దాటుకుని ఎస్సీ కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇబ్బందులు ఎమ్మెల్యే గ్రామానికి వచ్చినప్పుడు వారి సమస్యను తెలియజేశారు.25 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసి సి సి డ్రైనేజీ నిర్మాణానికి శుక్రవారం ఉదయం పనులు ప్రారంభమయ్యాయి.ఎన్నో ఏళ్ల సమస్యను శాశ్వత పరిష్కారం చూపుతున్న శాసనసభ్యులు సత్తెన గూడెం గ్రామ ప్రజలందరూ కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు.మా సమస్య ఇది అని తెలియజేయగానే వెంటనే స్పందించి సమస్యలు తీర్చుతున్న నాయకుడికి వెన్నుదన్నుగా ఉంటామని సంతోషం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోటగిరి రమాదేవి వేణు, గ్రామ పార్టీ నాయకులు వడ్లమూడి వెంకటేశ్వరరావు, మండల ఐ టి డి పి కార్యదర్శి చవటపల్లి కుమార్ రాజా,గ్రామ పార్టీ నాయకులు తదితరులున్నారు.

# ఆరోగ్యాంధ్ర సాధనే కూటమి లక్ష్యం..!

- **సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**
- **ఆరోగ్య ఆంధ్ర సాధనే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి**







**జనసముద్రం న్యూస్ ,వెల్దుర్తి మండలం, నవంబర్ 7**

ఆరోగాంధ్ర సాధనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 42 మంది లబ్ధిదారులకు రూ. 29 లక్షల 72 వేలు విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన చేతుల మీదిగా పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతూ.., వైద్య చికిత్సకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ప్రతిఒక్కరికీ కూటమి ప్రభుత్వం అందించే సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం వంటిదని వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గం పరిధిలోని పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కష్టకాలంలో కార్యకర్తలకు ఆర్థిక భరోసా పార్టీ సభ్యత్వ భీమా..! ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం , నవంబర్ 7:**

టీడీపీ కార్యకర్తల కష్టకాలంలో ఆర్థిక భరోసాను ప్రమాద బీమా రూపంలో అధిష్టానం అందిస్తోందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గుర్తుచేశారు. నియోజకవర్గ పరిధిలో రూ.100 సభ్యత్వలం తీసుకుని వివిధ రకాల ప్రమాదంలో మృతి చెందిన ముగ్గురు కార్యకర్తల కుటుంబాలకు శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో రూ. 5 లక్షల నగదు చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. బీమా చెక్కులను అందుకున్న వారిలో మాచర్ల కు చెందిన టీడీపీ కార్యకర్త మావిళ్ల ఆంజనేయులు ప్రమాదం మృతి చెందగా ఆయన భార్య సాగరు, వెల్దుర్తి మండలం, శిరిగిరిపాడుకు చెందిన కోలా శ్రీనివాసరావు ప్రమాదంలో మృతి చెందగా భార్య నాగమణి, రెంటచింతల మండలం, గోలి గ్రామానికి చెందిన మాచవరపు నాగేశ్వరరావు మృతి చెందగా భార్య యేసమ్మ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ కొమెర దుర్గారావు, టీడీపీ యువనాయకులు తోట వీరాంజినేయులు, పంగులూరు అంజయ్య, లోయపల్లి హనిమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు తేజస్విని ఎంపిక



**కానూరి, నవంబర్ 07( జనసముద్రం న్యూస్)**

కృష్ణాజిల్లా: గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14 బాలికల వాలీబాల్ జట్టు కి కానూరుకి చెందిన కానుగుల తేజస్విని ఎంపికైంది.

రాష్ట్ర పోటీలకు ఎంపికైనందుకుగాను తేజస్విని నీ హెచ్ఎంకే పాఠశాల ప్రధానోపాధ్యాయులు శుక్రవారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలలో ఉత్తమ ప్రకటన కనబరిచివిజేత గా తీరిగిరావాలని అలాగే జాతీయ వాలీబాల్ పోటీలకు కూడా ఎంపిక కావాలని అన్నారు. ఈ సందర్భంగా వాలీబాల్ శిక్షకులు కోమటిగుంట రాజును ప్రత్యేకంగా అభినందించారు.

# నూతన కార్యాలయ భవనాలు ప్రారంభోత్సవంలో పాల్గొన్న శాసనసభ్యులు కన్నా

**సత్తెనపల్లి నియోజకవర్గం ,(జన సముద్రం)**

(రాజుపాలెం) మండలం రాజుపాలెం గ్రామం నందు నలభై లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం మరియు కోటి ఎనిమిది లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన ఉపఖజానా కార్యాలయ నూతన భవనం మరియు తహశీల్దార్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న. సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు. కన్నా లక్ష్మీనారాయణ వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# ఎక్సైజ్ దాడుల్లో భారీగా గంజాయి, మద్యం స్వాధీనం



**జనసముద్రం న్యూస్ హైదరాబాద్ :**
నాంపల్లి రైల్వే స్టేషన్ పరిసరాల్లో గంజాయి విక్రయాలపై సమాచారం మేరకు ఏస్టీఎఫ్ ఏటీమ్ అధికారి అంజిరెడ్డి ఆధ్వర్యంలో దాడులు జరిపి 1.4 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నలుగురిపై కేసు నమోదు చేసి, హాట్‌గడే దశరథ్, కౌమల్‌లను అరెస్టు చేశారు. యు.పింకి, అమన్‌లు పరారీలో ఉన్నట్లు తెలిపారు. స్వాధీనం చేసిన గంజాయిని నాంపల్లి ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించారు.ఇక పహాడ్‌షరీఫ్ వద్ద సీ అండ్ డీ బృందాలు నిర్వహించిన తనిఖీల్లో 43 మద్యం బాటిళ్లు పట్టుబడ్డాయి. వాటిని సరూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్‌లో జమ చేశారు.అదే సమయంలో భద్రాచలం వద్ద ఆర్‌టిఏ చెక్‌పోస్ట్‌లో ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నిర్వహించగా, రెండు ద్విచక్ర వాహనాల్లో 18 కిలోల ఎండు గంజాయి పట్టుబడింది. సిద్దిపేట, నల్గొండ, ఖమ్మం జిల్లాలకు చెందిన ఐదుగురు యువకులు ఒడిశా నుండి గంజాయి తరలిస్తున్నట్లు నిర్ధారణ అయింది. వారికి కేసు నమోదు చేసి గంజాయి, వాహనాలను భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.
ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల పర్యవేక్షణలో ఈ చర్యలు జరిగాయి. గంజాయి వ్యాపారంపై సమాచారం ఉన్నవారు టోల్ ఫ్రీ నెంబర్ 18004252523కు తెలపాలని ఎక్సైజ్ అధికారి తెలిపారు.

# తెలంగాణాలో అవినీతి లేకుండా చేస్తాం:-పీ ఆర్ పీ రాష్ట్ర అధ్యక్షుడు రవికుమార్




**జనసముద్రంన్యూస్: లక్షెట్టిపేట: నవంబర్ 7:**
తెలంగాణాలో అవినీతి లేకుండా చేస్తామని తెలంగాణ ప్రజా రాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవి కుమార్ అన్నారు..శుక్రవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఆ పార్టీ నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పార్టీని బలోపేతం చేయడానికి రాజకీయ చైతన్య రథయాత్రలు,మేధావులు,ఉన్నత విద్యావంతులు, సంఘ సేవకులు,యువత ప్రజారాజ్యం పార్టీలో చేరెందుకు తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ కృషి చేస్తుందని వివరించారు.
అధికార కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని,అలాగే గత పది ఏళ్ల పాలనలో బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ అభివృద్ధిని విస్మరించి, అవినీతి అక్రమాలను పెంచి పోషించారన్నారు.
ఇక బిజెపి మతాలను రెచ్చగొడుతూ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తోందని ఈ మూడు పార్టీలకు బుద్ధి చెప్పడమే లక్ష్యంగా ప్రజా రాజ్యం పార్టీ ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు.
ముఖ్యంగా యువత నేడు రాజకీయాలను చూసి భయపడుతున్నారని, అసహ్యంగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సేవాభావం కలిగిన యువత ధైర్యంగా రాజకీయాల్లోకి రావాలని విజ్ఞప్తి చేశారు.
అనంతరం పార్టీ రాష్ట్ర స్టార్ క్యాంపెనర్, విశ్రాంత ఐఏఎస్ కూనపు రెడ్డి హరిప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల పార్టీ ఆశయాలు,సిద్ధాంతాలను మెచ్చి చాలామంది పార్టీలో చేరడానికి ముందుకు వస్తున్నారన్నారు.2028 నాటికి పార్టీని బలోపేతం చేసి, అవినీతి లేని తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన తెలిపారు.
వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో తమ పార్టీ అన్ని స్థానాలకు పోటీ చేస్తుందని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని రకాల స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా రాజ్యం పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు. త్వరలోనే రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో చైతన్య రథయాత్ర నిర్వహించి ప్రజారాజ్యం పార్టీని ఆదరించండి- అవినీతి లేని తెలంగాణను నిర్మించుకోండి అనే నినాదంతో గ్రామ గ్రామానికి వెళ్తామని ఆయన చెప్పారు.ఈ విలేకరుల సమావేశంలో మహిళ నాయకులు విజయ రెడ్డి, ఉదయ్ సింగ్ లు పాల్గొన్నారు

# సామూహిక వందేమాతర గీతాలాపన :-పాల్గొన్న జిల్లా కలెక్టర్ హైమావతి

**జనసముద్రం న్యూస్. నవంబర్ 7:**
**కోహెడ ( కోహెడ ప్రసాదరావు)**
భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో దేశంలోని అన్ని వర్గాలు,అన్ని ప్రాంతాల ప్రజలను ఏకం చేయడంలో ముఖ్య పాత్ర పోషించింది వందేమాతరం గీతం అని జిల్లా కలెక్టర్ కె.హైమావతి అన్నారు.
ప్రభుత్వ పిలుపు మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వందేమాతర గీతం సామూహిక ఆలాపన కార్యక్రమాన్ని సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్రిటిష్ వారు భారతదేశంలోని ప్రజలను కులాలు, మతాలు, ప్రాంతాలవారీగా విభజించి పాలిస్తున్న సమయంలో 150 సంవత్సరాల క్రితం దేశంలోని కవులందరూ ప్రజలను ఏకం చేసే అనేక ప్రయత్నాలను చేశారు. దానిలో భాగంగా బంకించంద్ర చటర్జీ బెంగాలీలో ఆనందమట్ గ్రంథంలో వందేమాతరం గీతాన్ని రచించడం జరిగిందని అన్నారు. భూమిని మాతతో పోలుస్తామని, అందుకే భారత్ దేశాన్ని మాతగా భావిస్తూ వందేమాతరం గీతాన్ని దేశ ప్రజలను ఐక్యం చేయడానికి రచించారని అన్నారు.
వందేమాతర గీతం ఆనాడు స్వాతంత్ర ఉద్యమంలో





పాల్గొన్న ఉద్యమకారులందరినీ ఏకం చేసి ఉత్తరం నుంచి దక్షిణం వరకు, తూర్పు ఉండి పశ్చిమ వరకు దేశాన్ని సమైక్యం చేయడానికి ఎంత దూరం పడిందని, బెంగాల్ విభజన సమయంలో జరిగిన వందేమాతరం ఉద్యమంతో పాటు స్వాతంత్ర ఉద్యమంలోని క్విట్ ఇండియా, దండి యాత్ర తదితర అన్ని ఉద్యమాలలో ఒక ముఖ్య నినాదం గా వందేమాతరం నిలిచిందని అన్నారు.
మతాలు, భాషలు, ప్రాంతాలు వేరైనా మనమందరం భారతీయులం అనే భావాన్ని మనందరిలో కలుగజేస్తూ స్ఫూర్తి నింపిన వందేమాతరం గీత ఔన్నత్యాన్ని, దేశ గౌరవాన్ని కాపాడుతూ దాన్ని రచించిన బంకించంద్ర చటర్జీనీ స్మరిస్తూ భవిష్యత్తు తరాలు వందేమాతరం గీతం గొప్ప తనాన్ని ఎప్పటికీ స్మరించేలా అందరం కృషి చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ మరియు వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం చేపట్టిన నిరవధిక దీక్ష

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
ఐదవ రోజుకు చేరిన ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలలో బంద్...
8వ తేదీన పాథీ ఆధ్వర్యంలో జరగాల్సిన టీచర్ల "స్వాంతన సభ" కోసం ఏర్పాట్లు జరుగుతుండగా, రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడంతో నిర్వాహకులు హైకోర్టును ఆశ్రయించడం జరిగింది.
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కళాశాలల యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం చేపట్టిన నిరవధిక బంద్ నేడు ఐదవ రోజుకూ కొనసాగింది.
ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ప్రభుత్వం విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల విద్యార్థులు మరియు కళాశాలలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు.
తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కళాశాలల అసోసియేషన్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధి అసోసియేట్ ప్రెసిడెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఐదవ రోజు కూడా బంద్ మా ఫాతీ ఆధ్వర్యంలో దృఢ సంకల్పంతో కొనసాగుతోంది. ఇది కేవలం కళాశాలల సమస్య కాదు, విద్యార్థుల భవిష్యత్తు కోసం జరుగుతున్న న్యాయపోరాటం అని చెప్పారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో కళాశాలలు తీవ్ర ఆర్థిక ఒత్తిడిలో ఉన్నాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలను విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా



ఉద్యమాన్నిమరింతఉధృతంచేస్తామనిహెచ్చరించారు .రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రావణ్ కుమార్ ఎదుట నేడు విచారణ జరిగింది. హోం శాఖకు చెందిన ప్రభుత్వ న్యాయవాది ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను ఉటంకిస్తూ, ప్రస్తుతం హైదరాబాద్ నగర పోలీసు కమిషనరేట్ పరిధిలో ఎలాంటి సభలు లేదా సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కౌంటింగ్ ఈ నెల 14న జరుగుతుందని, ఆ వరకు ఎన్నికల నియమావళి అమల్లో ఉంటుందని వివరించారు.
జస్టిస్ శ్రావణ్ కుమార్ వ్యాఖ్యానిస్తూ, టీచర్లు గౌరవప్రదమైన వృత్తివర్గం కావడంతో, వారు జరిపే సమావేశాలకు ప్రభుత్వం ఎందుకు అభ్యంతరం చెబుతోందని ప్రశ్నించారు.
దీనిపై ప్రభుత్వ న్యాయవాది సమాధానమిస్తూ, ఒకవేళ బండ్లగూడలోని అరోరా ఇంజనీరింగ్ క్యాంపస్‌లోసభ నిర్వహిస్తే ప్రభుత్వానికి అభ్యంతరం లేదని, కానీ శాంతి భద్రతల పరిరక్షణకు హోం శాఖఅనుమతితప్పనిసరిగాతీసుకోవాలనిసూచించారు.రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడంతో హైకోర్టు వెళ్ళిన ఫాతి టీం. హైకోర్టు సూచనలపై ఫాతీ స్వాంతన సభ వాయిదా - ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల అయ్యే వరకు బంద్ కొనసాగింపు అని ఫాతి నిర్ణయం.
రాష్ట్ర హైకోర్టు సూచనల మేరకు పాథీ ఆధ్వర్యంలో శనివారం (8వ తేదీ) జరగాల్సిన టీచర్ల "స్వాంతన సభ"ను ఈ నెల 14వ తేదీ వరకు నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు పాతి ఎగ్జిక్యూటివ్ కమిటీ ప్రకటించింది.
అలాగే టీచర్ల సభ మరియు విద్యార్థుల మహా ర్యాలీ (లాంగ్ మ్యాచ్ ఈ నెల 14వ తేదీ తరువాతే నిర్వహించబడుతుందని స్పష్టం చేసింది.
ఇకరాష్ట్రవ్యాప్తంగాపాథీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బంద్ ఐదవ రోజు కూడా సంపూర్ణంగా జరిగింది. అని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కళాశాలల అసోసియేషన్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధి అసోసియేట్ ప్రెసిడెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తెలిపారు.






## యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చెయ్యాలి
## - అధికారుల్ని ఆదేశించిన జిల్లా కలెక్టర్ హైమావతి



జనసముద్రం న్యూస్, నవంబర్ 7:
కోహెడ( కోహెడ ప్రసాదరావు)

జిల్లాలోపెండింగ్‌లోఉన్న పనుల్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులని ఆదేశించారు.

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయసముదాయంలోనిసమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీరింగ్ చేపడుతున్న కార్యకలాపాలపై పంచాయతీ రాజ్ ఇంజనీర్ శాఖ ఈఈ, డిఈ, ఏఈ అందరితో శుక్రవారం జిల్లా కలెక్టర్ కె హైమావతి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పంచాయతీ రాజ్ ఇంజనీర్ శాఖవారిఆధ్వర్యంలోచేపడుతున్నఏంజీఎన్ఆర్ఈజీఎస్ కింద మండలాల వారిగా అంగన్వాడి భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, ఎస్డిఎఫ్ మరియు పిఎంజిఎస్ వై కింద చేపడుతున్న వైకుంఠదమలు, సి సి రోడ్డులు, పి ఎచ్ సి, సబ్ సెంటర్, మహిళ సమాఖ్య భవనాలు, మినీ ఫంక్షన్ హాల్, డ్రైనేజీ ఇతర నిర్మాణాలు, 15 వ ఆర్థిక కమిషన్ గ్రాంట్ కింద పిఎచ్ సి, సబ్ సెంటర్ నిర్మాణాలు ,మేజర్ మైనర్ రిపేర్లు పనులు యుద్ధ ప్రాతిపదకన పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. మాస్టర్ జెనరేట్ చేసి ఫిబ్రవరి లోపు అన్ని నిర్మాణం లో గల భవన నిర్మాణాలు పూర్తి చెయ్యాలి. ఆయా భవనాలకు స్థలం కొరత గల మండలాల్లో స్థల అన్వేషణ కొరకు ఆయా మండల తహసిల్దార్లను సంప్రదించాలని తెలిపారు. ఆయా స్థాయిలో పనులు పూర్తి కాగానే ఎఫ్ టి ఓ జెనరేట్ చెయ్యాలని తెలిపారు. కాంట్రాక్టర్ లు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఎక్కువ కాలం ఉండే విదంగా నిర్మించేలా పర్యవేక్షణ,చేసి సూచనలు చెయ్యాలని ఆదేశించారు. ఈ సమావేశం లో ఈఈ శ్రీనివాస్, డిఈ చిరంజీవులు, డిఅర్డిఓ జయదేవ్ ఆర్య, డి డబ్ల్యు ఓ శారద తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ విప్లవాన్ని స్మరించుకుంటూ..!



ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ నవంబర్ 07

1917 నవంబర్ 7న కమ్యూనిస్టు పార్టీ "గ్రేట్ అక్టోబర్ సోషలిస్ట్ విప్లవం" ద్వారా విజయవంతంగా రాజకీయ అధికారాన్ని చేజిక్కించుకుంది మరియు లెనిన్ నాయకత్వంలో సోవియట్ సోషలిస్ట్ రిపబ్లిక్‌ను స్థాపించింది.

ఆ తర్వాత, 1919లో కొమింటర్న్ (కమ్యూనిస్ట్ ఇంటర్నేషనల్) ఏర్పడింది. మరుసటి సంవత్సరం జరిగిన రెండవ కొమింటర్న్ కాంగ్రెస్ దాని కేంద్ర నినాదం లేదా "ప్రపంచంలోని కార్మికులు మరియు పీడిత ప్రజలు, ఏకం అవ్వండి" అనే నినాదాన్ని స్వీకరించింది. ఇది సామ్రాజ్యవాద దేశాలు మరియు పీడిత దేశాలు - కాలనీలు మరియు సెమీ-కాలనీలు రెండింటిలోనూ శ్రామిక మరియు పీడిత ప్రజలను ప్రేరేపించింది.

ఇది 1920లలో భారతదేశం మరియు చైనాతో సహా ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్ట్ పార్టీల ఏర్పాటుకు దారితీసింది. సామ్రాజ్యవాద దేశాలలో సోషలిస్టు విప్లవంతో పాటు, ఆధారిత వలస మరియు సెమీ-వలస దేశాలలో పీపుల్స్ డెమోక్రటిక్ విప్లవం ప్రపంచ విప్లవం యొక్క రెండు పాయలుగా మారాయి. ఈలోగా, చైనా విప్లవంతో సహా అనేక పురోగతులు జరిగాయి.

అయితే, నేడు, యుద్ధానంతర నయా వలసవాద, నయా ఉదారవాద మరియు నయా ఫాసిస్ట్ ప్రపంచ పరిస్థితులలో, సామ్రాజ్యవాదం మరియు క్షీణిస్తున్న ప్రపంచ పెట్టుబడి, ప్రతిచోటా, ప్రపంచ ప్రజలపై అతిపెద్ద దాడులను కలిగిస్తుండగా, కమ్యూనిస్ట్ ఉద్యమంఅనేకసైద్ధాంతికరాజకీయఎదురుదెబ్బలను ఎదుర్కొంటోంది. దీని కారణంగా, ప్రపంచంలోని అనేకప్రాంతాలలోశ్రామికమరియు అణచివేయబడిన ప్రజలు సామ్రాజ్యవాదం మరియు వారి

అనుచరులకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నప్పటికీ, వారిని నడిపించడానికి ప్రపంచ స్థాయిలో ఒక రాజకీయ-సంస్థాగత చొరవ లేకపోవడం. ఇది నయా ఉదారవాద కార్పొరేట్ మూలధనం 21వ శతాబ్దంలో నియోఫాసిజం, అంటే ఫాసిజం ద్వారా ప్రపంచ ప్రజలపై తన అణచివేతను మరియు దోపిడీని తీవ్రతరం చేయడానికి వీలు కల్పిస్తుంది.

ఈ సందర్భంలోనే, అత్యంత జనాభా కలిగిన మరియు అత్యంత అణచివేతకు గురైన దేశాలలో ఒకటి, ప్రపంచంలోనే అతిపెద్ద మరియు దీర్ఘకాలిక ఫాసిస్ట్ సంస్థ అయిన ఆర్ ఎస్ ఎస్ నేతృత్వంలోని ఫాసిజం యొక్క ఉక్కు పిడికిలి లోకి పోయింది. దీనిలో భాగంగా, మెజారిటీ ప్రజలు పేదలుగా కొనసాగుతున్నప్పటికీ, భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో "సంపూర్ణ పేదలకు" నిలయంగా ఉంది.ఆర్ ఎస్ ఎస్ యొక్క మెజారిటీ హిందూరాష్ట్ర ఎజెండాలో భాగంగా, మతపరమైన మైనారిటీలు, ముఖ్యంగా ముస్లింలను లక్ష్యంగా చేసుకుని, కళంకం చేసి, ఉద్దేశపూర్వకంగా దాడి చేస్తున్నారు. వారి పౌరసత్వ హక్కును నిరాకరించడానికి మరియు వారి హక్కులను తొలగించడానికి ప్రయత్నాలు జోరందుకున్నప్పటికీ. RSS యొక్క సైద్ధాంతిక ఆధారం అయిన మనుస్మృతి, దళితులు మరియు మహిళలనుమానవాళికిఅతీతంగాపరిగణిస్తున్నందున,వారుకూడా అత్యంత అణచివేతకు గురైనవారుగా కొనసాగుతున్నారు మరియు రాజ్యాంగంలో వారికి కల్పించబడిన కనీస ప్రజాస్వామ్య హక్కులను కోల్పోతున్నారు. రాజ్యాంగం యొక్క ప్రాథమిక నిర్మాణం మరియు లక్షణం కూడా బలహీనపడింది. మరియు అన్ని రాజ్యాంగ, న్యాయ, చట్టపరమైన మరియు పరిపాలనా సంస్థలు కాషాయీకరణ చేయబడ్డాయి. నేడు మనం చూస్తున్నట్లుగా, ఎన్నికల కమిషన్ కూడా ఆర్ ఎస్ ఎస్/బి జె పి పాలనలో మెజారిటీ ఫాసిస్టు సాధనంగా మారింది.

ఈ విధంగా, నేడు మనం అక్టోబర్ విప్లవాన్ని స్మరించుకునేటప్పుడు, భారతదేశంతో సహా మొత్తం ప్రపంచం ప్రపంచీకరణ/అంతర్జాతీయీకరించబడిన కార్పొరేట్-ఫైనాన్స్ పెట్టుబడి ద్వారా ప్రోత్సహించబడిన తీవ్ర-కుడి నియోఫాసిజం యొక్క క్లిష్టమైన దశలో ఉంది. స్పష్టంగా, ఫాసిజం యొక్క భౌతికఆధారంప్రతిచోటాఅంతర్జాతీయీకరించబడిన పెట్టుబడి, అయితే దాని సైద్ధాంతిక ఆధారం దేశాల యొక్క నిర్దిష్ట చారిత్రక, సాంస్కృతిక మరియు సామాజిక లక్షణాల ప్రకారం మారుతుంది.

మరియు, కమ్యూనిస్టులు 21వ శతాబ్దంలో, ప్రపంచ స్థాయిలో మరియు భారతదేశంలో సామ్రాజ్యవాదం మరియు ఫాసిజాన్ని నిర్దిష్టంగా అంచనా వేయగలిగితేనే వారు తమ పాత్రను పోషించగలరు. భిన్నంగా చెప్పాలంటే, అక్టోబర్ విప్లవాన్ని స్మరించుకుంటూనే, ఇరవై ఒకటవ శతాబ్దపు సామ్రాజ్యవాదం మరియు ఫాసిజంపై సైద్ధాంతిక స్పష్టత కలిగి ఉండటం మరియు తదనుగుణంగా రాజకీయ ఆచరణను అభివృద్ధి చేయడం కమ్యూనిస్టుల పని. లెనిన్ కాలంతో పోలిస్తే, సామ్రాజ్యవాదం మరియు ఆర్థిక మూలధనం 21వ శతాబ్దంలో అనేక గుణాత్మక పరివర్తనలకు లోనయ్యాయి. అంతర్యుద్ధ కాలం నాటి క్లాసికల్ ఫాసిజంతో పోలిస్తే ఇరవై ఒకటవ శతాబ్దపు నియోఫాసిజం విషయంలో కూడా ఇదే పరిస్థితి. గతం యొక్క స్టీరియోటైప్ లేదా టెక్స్ట్ కాపీగా కాకుండా, నియోలిబరల్ సామ్రాజ్యవాదం మరియు నియోఫాసిజం రెండూ చాలా సంక్లిష్టమైనవి, లెనిన్ చెప్పినట్లుగా, నిర్దిష్ట పరిస్థితికి అనుగుణంగా నిర్దిష్ట విశ్లేషణ అవసరం. నేడు, అక్టోబర్‌విప్లవాన్నిస్మరించుకునేటప్పుడుకమ్యూనిస్టుల ముందున్న కీలకమైన పని ఇది.

పిజెజేమ్స్,జనరల్‌సెక్రటరీ,సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్




## జన్నారం పట్టణ కేద్రంలో వందేమాతరం గేయం 150వ వేడుకలు
## దేశభక్తి గీతం ఆలాపనతో విద్యార్థులు పోలీస్ ప్రజలు పాల్గొన్నారు





ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 07

జన్నారం మండలంలోని స్థానిక ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ఎన్సిసి మరియు స్థానిక సామాజికవేత్తలు సీనియర్ సిటిజన్స్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు స్థానిక జన్నారం పోలీస్ స్టేషన్ ఎస్ఐ గొల్లపల్లి అనూష స్టేషన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు ఎస్ఐ విద్యార్థులను ఉద్దేశించి 150వ వందేమాతరం దేశభక్తి గీతం ఐక్యత స్వాతంత్ర ఉద్యమం. బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గీతాలాపన పలువురు విద్యార్థులు స్థానిక ప్రజానీకాన్ని అబ్బురపరిచే విధంగా ఆలపించారు భారీగా పాల్గొన్న వ్యాపారవేత్తలు స్థానిక వ్యాపారులు దేశభక్తి భావం గల వక్తలు ప్రసంగించారు దేశ ఐక్యత ఉన్నతి భిన్నత్వంలో ఏకత్వం సమానత్వం దేశ చరిత్ర ఔన్నత్యం రాజ్యాంగం న్యాయ సమిత అనేక విషయాల గురించి ప్రసంగించారు వందేమాతరం అనే విద్యార్థుల నుండి మధుర స్వరాలతో గీతమును ఆలపించారు మండల నాయకులు ప్రజలు యువత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కారుకోండ పాఠశాలలో వందేమాతరం 150 ఏళ్ల వేడుకలు

జనసముద్రం న్యూస్ 7 నవంబర్ ,బిజినపల్లి మండలం



బిజినపల్లి మండలకేంద్రంలో కారుకోండ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో వందేమాతరం గీతం 150 ఏళ్ల సంబరాలు "వందేమాతరం" అంటే సంస్కృతంలో "తల్లీ, నేను నిన్ను స్తుతిస్తున్నాను" అని అర్థం. ఇది భారతదేశ జాతీయ గీతం మరియు దీనిని బంకిం చంద్ర ఛటర్జీ తన "ఆనందమఠం" నవల కోసం రాశారు.ఇది స్వాతంత్ర్య పోరాటంలో ఒక ముఖ్యమైన నినాదంగా మారిందని మరియు భారత రాజ్యాంగం ఆమోదించిన తరువాత దేశ జాతీయ గీతమైందనీ ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ, ఇంద్రాణి, భాగ్యలక్ష్మి, శ్రీకాంత్, లావణ్య, చెన్నమ్మ విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## రాఘవాపురం అంకమ్మ తల్లి గుడిలో దొంగలు పడి 20, వేలు దోచుకెళ్లారు




జనసముద్రం న్యూస్ నవంబర్ 07 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సుజాతనగర్ మండలం రాఘవాపురం గ్రామంలోని అంకమ్మ గుడి లో తేదీ 06.11.2025 గురువారం నాడు రాత్రి పూట గుర్తుతెలియని దొంగలు హుండీ నీ పగలగొట్టి హుండీలో ఉన్న సుమారు 20వేల రూపాయలు నగదును దోచుకెళ్లారు.

అని ఆలయ గుడి పూజారి ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి క్లూస్ టీం తో ఆధారాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నాము అని ఎస్సై రమాదేవి అన్నారు రాఘవాపురం గ్రామంలో కానీ చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో ఎవరైనా అనుమానితులు కనిపిస్తే వెంటనే సుజాతనగర్ పోలీసు వారికి సమాచారం అందించాలని ప్రజలకు పోలీసులు అందుబాటులో ఉన్నవారు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని ప్రజలకు సాయపడతారని ఎస్సై అన్నారు

## వందేమాతరం గీతం మన చరిత్ర త్యాగాలను గుర్తుచేసే ఒక ప్రతీక

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.07)జనసముద్రం న్యూస్




ఘట్కేసర్ తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం నాడు ఉదయం 10 గంటల సమయంలో వందేమాతరం గేయం రచించి 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు తహశీల్దార్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది,స్కూల్ విద్యార్థులు గ్రామ ప్రజలు కలసి వందేమాతరం గీతం ఆలపించడం జరిగింది.ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ 'వందేమాతరం గీతం మన చరిత్ర, మన త్యాగాలను గుర్తుచేసే ఒక ప్రతీక.దీని వెనుక ఉన్న స్ఫూర్తిని అర్థం చేసుకొని,మన దేశానికి గర్వంగా ఉండే పౌరులుగా మారాలన్నారు.

వందేమాతరం అంటే పాట మాత్రమే కాదు మాతృభూమి పట్ల ప్రేమ,భక్తిని తెలియజేస్తుందనీ,ఇది బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులందరినీ ఏకతాటిపైకి తెచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు ఆర్ఐ సాయిరాం,అధ్యాపకులు,,ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ దుష్ప్రభావాలపై శస్త్ర పబ్లిక్ స్కూల్ పిల్లలకి అవగాహన సదస్సు






జనసముద్రం న్యూస్ హుజురాబాద్ నవంబర్07

మొబైల్ వాడకం పిల్లల చదువులో అనాసక్తితో పాటు అనర్థాలకు దారి తీస్తోందని శస్త్ర పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ మారబోయిన వేణుమాధవ్ అన్నారు. శుక్రవారం ఉపాధ్యాయినీలు నిర్వహించిన మొబైల్ అనర్థాలపై అవగాహన సదస్సు కి ముఖ్య అతిథి గా హాజరై ఆయన మాట్లాడారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలకు చిన్న వయసులోనే మొబైల్ అలవాటు చేయకుండా చూడాలని సూచించారు. పిల్లలు మేధస్సు పెంచుకునే విధంగా ఇతర పరికరాలు, ఆటలు, విద్యా కార్యక్రమాలు ఉపయోగించాలని తల్లిదండ్రులను కోరారు. మొబైల్ ఎక్కువగా వాడటం వలన జ్ఞాపకశక్తి తగ్గడం, కళ్లపై ప్రతికూల ప్రభావం కలుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ముంజాల సంగీత, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram